కరీంనగర్ వార్త
సోమవారం 30, జనవరి 2023 | 16 పేజీలు

## రాష్ట్రంలో రాబోయేది పేదల సంక్షేమ రామ రాజ్యమే



2లో...

# మోడల్ మాంచెస్టర్‌లో మంచినీటి కొరత

- కానరాని మిషన్ భగీరథ
- నల్ల సూర్యులపై చిన్న చూపు
- మూడు వందల కిలోమీటర్ల దూరంలో ముప్పై అంతస్తులపైన 24గంటల పంపులు
- కాళేశ్వరం వచ్చింది.. కష్టాలు తెచ్చింది




2లో..

గోదావరిఖని, ప్రభాతవార్త: మోడల్ మాంచెస్టర్‌గా పేరు గాంచిన గోదావరిఖని పట్టణంలో తాగునీటికి కార్మికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న కోట్లాది మందికి తాగునీటిని అందిస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటుంది. మిషన్ భగీరథ పథకానికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చించినప్పటికీ సింగరేణి కార్మికులకు మాత్రం ఈ పథకం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందో అంతుపట్టని ప్రశ్నగా మిగులుతుంది.

రూ.136 కోట్ల నిధుల మంజూరుతో రోళ్లవాగు

# ఆధునీకరణ పూర్తి

- రాష్ట్రంలో 46 వేల చెరువులు బాగు చేసుకున్నాం
- 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న ఘనత సిఎం కేసీఆర్‌దే
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్
- గత ప్రభుత్వం రోళ్లవాగుకు చేసింది శూన్యం
- జగిత్యాల నియోజకవర్గంలో 63 వేల ఎకరాలు పంట సాగు
- సంక్షేమ పథకాలలో బిజెపిది ఒక్క రూపాయి లేదు
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్
- బీర్‌పూర్‌లో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యే, లైబ్రరీ చైర్మన్, జెడ్పిచైర్‌పర్సన్‌లు



2 లో..

బీర్‌పూర్,ప్రభాతవార్త : రూ.136 కోట్ల నిధుల మంజూరుతో రోళ్లవాగు ప్రాజెక్టు ఆధునీకరణ పూర్తి చేసుకున్నామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

## గోదావరిఖని చౌరస్తాలో

# దారుణ హత్య



2లో...

గోదావరిఖని, ప్రభాతవార్త: గోదావరిఖని నడి చౌరస్తాలో ఆదివారం రాత్రి 9గంటల ప్రాంతంలో మంథని సుమన్ రౌడీషీటర్‌ను (39) ఇద్దరు యువకులు దాడి చేసి కొడవళ్లతో నరికి కిరాతకంగా హత్య చేశారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా సిగ్నల్స్ ఏరియాలో ఈ సంఘటన జరగడం పట్టణంలో సంచలనం సృష్టించింది.

# దళిత బంధు దేశానికే ఆదర్శం

- దళిత బంధుతో దళితుల ఆర్థిక అభివృద్ధి
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : దళిత బంధు దేశానికే ఆదర్శమని, దళిత బంధుతో దళితుల ఆర్థిక అభివృద్ధి చెందుతారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ 15వ వార్డులో రాయికల్ మండలం ఉప్పుమడుగు గ్రామానికి చెందిన కుర్రమల్ల జగదీష్‌కు దళిత బంధు ద్వారా మంజూరైన ఓం శార్వాణి స్టేషనరీ, బుక్ డిపో, లేడీస్ ఎంపోరియం షాప్‌ను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ప్రారంభించారు.



16లో...

# రూ.136 కోట్ల నిధుల మంజూరుతో రోళ్లవాగు ఆధునీకరణ పూర్తి

మొదటి పేజీ తరువాయి...



ఈ సందర్భంగా లైబ్రరీ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత బీద మధ్యతరగతి ప్రజల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని,నిరుద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 90 వేల ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చారని,ఎస్సీ,బిసి స్టడీ సర్కిల్ ఏర్పాటు ద్వారా ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు,కోటి రూపాయలతో జిల్లా కేంద్రంలో లైబ్రరీ నిర్మాణం చేపట్టినట్లు చంద్రశేఖర్ తెలిపారు.జెడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు రైతులను ఆదుకోవడం కాదు,ఆగం చేస్తున్నారని ఓట్ల కోసమే రైతుల పేరిట రాజకీయం చేస్తున్నారని,పనిచేసే నాయకులను గుర్తించి అండగా ఉండాలని,ముచ్చట్లు చెప్పే నాయకులకు తగిన బుద్ది చెప్పాలని దావ వసంత అన్నారు.

**అనంతరం మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ...**40 సంవత్సరాలు అధికారంలో మంత్రులుగా ఉండి బీర్‌పూర్‌కు అన్యాయం చేశారని,కరెంట్ సాగు నీరు లేక రైతులు అవస్థలు పడ్డారని,రైతుల ఆత్మహత్యలకు బాధ్యత గత పాలకుల నిర్లక్ష్యమేనని అన్నారు.ప్రతి పక్ష నాయకులు రైతులను పరామర్శించడం కాదు పరిష్కారం చూపాలని,తెలంగాణ రాష్ట్రంలో యూరియా,విత్తనాల పంచాయతీ లేదని,కల్తీ విత్తనాలపై పిడి యాక్ట్ తెచ్చి,రైతు పక్షపాతిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 46 వేల చెరువులు బాగు చేసుకున్నామని,ప్రభుత్వం ఏర్పడ్డ 6 నెలలకు 9 గంటల కరెంట్ ఇచ్చామని,గత 3 సంవత్సరాల నుండి 24 గంటల కరెంట్ ఇస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌దేనని అన్నారు.నిజాయితీగా పనిచేస్తే ఫలితం వస్తుందనడానికి తెలంగాణ రాష్ట్రమే ఉదాహరణ అని మంత్రి హితవు పలికారు.ప్రభుత్వం రూ.136 కోట్ల నిధుల మంజూరుతో రోళ్లవాగు ఆధునీకరణ పూర్తి చేసుకున్నామని,కేంద్రం వరి ధాన్యం కొనుగోలు చేయని పక్షంలో రూ.22 వేల కోట్లు తెచ్చి రైతుల ధాన్యం కొనుగోలు చేసిన గొప్ప ముఖ్యమంత్రి కెసిఆర్ అని అభివర్ణించారు.మంచి ప్రభుత్వాలని ప్రజలు ఎన్నుకున్నప్పుడు మంచి నిర్ణయాలతో ప్రజలకు లాభం కలుగుతుందని,ప్రజలు ఆలోచన చేయాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ....:** బీర్‌పూర్ మండలంలో గతంలో 40 ఏండ్లలో 10 ట్యాంక్‌లు ఉంటే రాష్ట్రం వచ్చిన తరువాత 14 ట్యాంక్‌లు నిర్మాణం చేసుకున్నామని,రోళ్లవాగు ఆధునీకరణ కోసం రూ.136 కోట్లు ఖర్చు చేశామని,ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పెద్ద చెరువు బీర్‌పూర్ రోళ్లవాగని అన్నారు.మంత్రి పదవిలో ఉండి కూడా జీవన్‌రెడ్డి రోళ్లవాగుకి బీర్‌పూర్‌కి చేసింది శూన్యమని,తెలంగాణ రాష్ట్ర పథకాలలో బిజెపిది ఒక్క రూపాయి కూడా లేదని ఎమ్మెల్యే సంజయ్ అన్నారు.బీర్‌పూర్ మండలంగా ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు పరిపాలన సౌలభ్యంగా మారిందని,ఉచిత చేపపిల్లల పంపిణీ,సబ్సిడీ గొర్ల పంపిణీ,కుల వృత్తులకు ప్రాధాన్యం ఇస్తూ ఇలా తెలంగాణలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశ్యంతో సిఎం కెసిఆర్ పథకాలను ప్రవేశపెడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు.మండలానికి మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.2 కోట్ల నిధులు మంజూరు చేశామని,తుంగూర్ గ్రామానికి పల్లె దవాఖానా మంజూరు చేశామని,మండలంలో నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.

**దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ....:** గతంలో జగిత్యాల నియోజకవర్గంలో 20 వేల ఎకరాలలో పంట వేస్తే నేడు ఒక్క సారంగాపూర్,బీర్‌పూర్ మండలాల్లో 20 వేల ఎకరాలు దాటిందని,మొత్తం నియోజకవర్గంలో 63 వేల ఎకరాలు పంట పండిస్తున్నారని,దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రాష్ట్రం వచ్చిందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.కేంద్రం పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరిస్తే,రాష్ట్రంలో మాత్రం సంపద పెంచి పేదలకు పంచే కార్యక్రమాలు అమలు అవుతున్నాయని,ఇజిఎస్ నిధులు మంజూరు భాధ్యత కేంద్రానిదే,వాటిని వాడుకోవడం రాష్ట్రాల హక్కని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఎమ్ఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి,కెడిసిసి జిల్లా మెంబర్ రాంచందర్‌రావు,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నల్ల మహిపాల్‌రెడ్డి,మాజీ జెడ్పిటిసి శంకర్,పార్టీ అధ్యక్షుడు నారపాక రమేష్,సింగిల్ విండో అధ్యక్షుడు రాంచందర్‌రావు,జిల్లా రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు కొల్ముల రమణ,ధర్మపురి జెడ్పిటిసి బత్తిని అరుణ,బుగ్గారం జెడ్పిటిసి బాలినేని రాజేందర్,మనోహర్‌రెడ్డి,రైతు బంధు సమితి కన్వీనర్లు రాజేశం,కొల శ్రీనివాస్,సర్పంచ్ శిల్ప,బీర్‌పూర్ మండల సర్పంచులు,ఎంపిటిసిలు,కార్యకర్తలు ధర్మపురి సారంగాపూర్ నాయకులు,బీర్‌పూర్ సర్పంచులు గర్షకుర్తి శిల్పా రమేష్,టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడల్ మాంచెస్టర్‌లో మంచినీటి కొరత

మొదటి పేజీ తరువాయి...





సింగరేణి కార్మిక వర్గం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ప్రతీ ఉద్యమంలో పాల్గొనడం కాదు... సకల జనుల సమ్మె కాలంలో సమ్మెకు మద్దతు ఇవ్వడం కాదు... ఆ సమ్మెకు నాయకత్వం వహించి సింగరేణి సంస్థలో సమ్మెను ఉధృతంగా సుదీర్ఘ కాలం సమ్మెను కొనసాగించి దేశంలోని ఢిల్లీ పెద్దలను కదిలించి తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పింది. తెలంగాణ రాష్ట్రం కోసం బరి తెగించి కొట్లాడిన సింగరేణి కార్మికులను అందులో గోదావరి నది ఒడ్డున ఉన్న నల్ల సూర్యులకు తాగునీటి సౌకర్యం కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందని కార్మిక వర్గం కన్నెర్ర చేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత మణిహారంగా చెప్పుకుంటున్న వర ప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ నిండి ఉన్న గోదావరిఖని సుందిళ్ల బ్యారేజీ వాటర్ మరింత పెంచుతూ గోదావరిఖని నగరానికి ముప్పు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న గోదావరిఖని పట్టణానికి నీరు లేకపోవడం, ఉన్న నీరు కూడా పూర్తిగా కలుషితం అయిన నీరు అయినందు వల్ల ఇక్కడి కార్మికులకు తాగునీటి సమస్య మరింత జఠిలమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం కల్పించుకొని కార్మికులకు తాగునీటి సౌకర్యం మిషన్ భగీరథ పంపుల ద్వారా తాగునీటిని అందరికీ అందించాలని కోరుతున్నారు. గోదావరి నది నీరు పూర్తిగా కలుషితం అయినందు వలన తాత్కాలికంగా వేల లీటర్ల సరఫరా చేసే ఆర్ఓ సెంటర్లను ప్రారంభించారు. అయితే ఆ పంపుల ద్వారా నీరు అందించేందుకు చేసిన ప్రయత్నాలు కూడా కార్మికులకు అందడం లేదు. ప్రస్తుతం తాగునీటి సమస్య పరిష్కారానికి కార్మిక సంఘాలు ఉద్యమాలు నిర్వహిస్తున్నారు. యుద్ధ ప్రాతిపదికన సింగరేణి కార్మికులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

## గోదావరిఖని చౌరస్తాలో దారుణ హత్య

మొదటి పేజీ తరువాయి...

ట్రాఫిక్ పోలీసులు ఒక వైపు ఆ ప్రాంతంలో ఉండగానే ఈ సంఘటన చోటు చేసుకోవడం విశేషం. గత మూడు సంవత్సరాల క్రితం దనాల శివ శంకర్ అలియాస్ చిన్న అనే యువకున్ని మంథని సుమన్ అతని స్నేహితులతో కలిసి హత్య చేశాడు. దాని ప్రతీకార చర్యగా మృతుని తమ్ముడు దనాల చంద్రశేఖర్, మరో యువకునితో కలిసి పథకం ఈ హత్య చేసినట్లు భావిస్తున్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఓ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను నిర్వహిస్తున్న సుమన్‌పై ఒక్కసారిగా వారు దాడికి యత్నించారు. ఈక్రమంలో సుమన్ పరుగులు తీయగా, వారి ఇద్దరూ అతన్ని వెంబడించారు. ప్రధాన చౌరస్తాలోని సిగ్నల్స్ వద్ద సుమన్‌ను వారిద్దరూ వెంట తెచ్చుకున్న కొడవళ్లతో మొఖంపై దాడి హత్య చేశారు. పట్టణ నడిబొడ్డులో ఈ సంఘటన చోటు చేసుకోవడం కలకలం రేపింది. పట్టణమంతా ఈ సంఘటనపై దావనంగా వ్యాప్తించింది. సంఘటన స్థలానికి గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్, గోదావరిఖని వన్‌టౌన్ సిఐ రమేష్‌బాబు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## రాష్ట్రంలో రాబోయేది పేదల సంక్షేమ రామ రాజ్యమే

**- కొండగట్టు అంజన్నను దర్శించుకున్న బిజెపి చీఫ్ బండి సంజయ్**

మొదటి పేజీ తరువాయి...



**మల్యాల, ప్రభాత వార్త:** పేద అమాయక ప్రజలను మోసం చేస్తూ కేసీఆర్ ప్రభుత్వాన్ని ఏలుతున్నారని, రాబోయేది పేదల సంక్షేమ రామ రాజ్య ప్రభుత్వమేనని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ అన్నారు. ఆదివారం ఆయన జగిత్యాల జిల్లాలోని మల్యాల మండల పరిధిలో గల కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతించి ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగిన అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ...... ఎన్నో హామీలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసగిస్తున్న కేసీఆర్ బండారం ప్రతి ఒక్కరు గమనిస్తున్నారని, ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామన్నామన్నా కేసీఆర్ ప్రభుత్వం కొండగట్టుకు ఏమాత్రం నిధులు ఇవ్వకుండా మోసగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్న మొన్న జగిత్యాలలో ప్రకటించిన సిఎం కొండగట్టుకు ఇప్పటికే ఒక్క రూపాయి కూడా కేటాయించింది లేదని, ఆయన మాటలకు చేతలకు తేడా ఉందని బండి విమర్శించారు. రాబోయేది పేదల రామ రాజ్యామేనని ఈ సందర్భంగా బండి సంజయ్ పేర్కొన్నారు. కాగా కొండగట్టు దిగువ ప్రాంతంలో పలువురు బిజెపిలో చేరగా వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## అసలైన కోవర్ట్ ఈటలనే

**- ఇసుక డంపులను సీజ్ చేసి పిడి ఆక్ట్ నమోదు చేయాలి**

**- జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** టిఆర్ఎస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ నాయకులతో కలిసి అసలైన కోవర్ట్ ఈటల రాజేందర్ అని జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ సమ్మిరెడ్డి తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ..... మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తులపై రెవెన్యూ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మానేరు నది పరివాహక ప్రాంతంలోని గ్రామాలలో నిలువ చేసిన ఇసుక డంపులను సీజ్ చేసి వారిపై పిడి యాక్ట్ నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మానేరు నదిలో ఇసుక తవ్వకాలపై ఎన్‌జిటిలో కేసు వేశామని, వేసిన కేసుతో కదిలిన ఎన్‌జిటి మానేరు నదిలో ఇసుక తవ్వకాలు నిలిపివేయాలని కాంట్రాక్టులకు ఆదేశించిందన్నారు. మానేరు నదిలో ఇసుక రవాణా వల్ల వీణవంక మండలంలోని చల్లూరు నుండి జమ్మికుంట మండలంలోని వావిలాల వరకు 25వేల ఎకరాల వరి పంట నష్టపోయే ప్రమాదం పొంచి ఉందని ఆయన పేర్కొన్నారు. మానేరు నుండి ఇసుక అక్రమ రవాణా వల్ల వందల కోట్ల రూపాయలతో నిర్మించిన వావిలాల నుండి జమ్మికుంట వరకు రోడ్లు ధ్వంసం అవుతుంటే సీనరేజ్ రూపంలో పెద్దపల్లి జిల్లాకు సీనరేజ్ రూపంలో అందే మొత్తంలో సగం నిధులను టిఎస్ ఎండిసి జమ్మికుంట మండలానికి అందించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి హుజురాబాద్ నియోజకవర్గంలో ఈటల రాజేందర్ ఏ మంత్రిని రానివ్వలేదని, ఏ నాయకుడిని ఎదగనీయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితో మంత్రి కేటిఆర్ సభను విజయవంతం చేయాలని కోరారు. నియోజకవర్గంలోని సమస్యలను మంత్రి కేటిఆర్ దృష్టికి తీసుకెళ్తామని, టిఆర్ఎస్ పార్టీలో అంతర్గత సమస్యలు ఉన్నాయని కూర్చొని పరిష్కారం చేసుకుంటామని అన్నారు. మంత్రి కేటిఆర్ బహిరంగ సభలో ఈ ప్రాంతానికి వరాల జల్లు కురిపిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నక్క సత్యం, దాస్యం సత్యం తదితరులు పాల్గొన్నారు.



# శివ మాలధారణలతో కిటకిటలాడుతున్న శివాలయాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త :

శివదీక్ష మాఘమాసంలో మొదలై మహాశివరాత్రి వరకు కొందరు మహా మండల దీక్ష 108రోజులు, మండల దీక్ష 41రోజులు, అర్థ మండల దీక్ష 21రోజులుమాలను శివ భక్తులు ధరిస్తారు. శివదీక్షను ధరించిన భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో కఠోర నియమాలతో మాలను ధరించి శివుని ఆరాధిస్తారు. శివరాత్రికి ముందు మాలను ధరించి శివరాత్రి మరుసటి రోజు శివ భక్తులు తమకు ఇష్టమైన శ్రీశైలం, అరుణాచలం, వేములవాడ, కాశి, తదితర పుణ్యక్షేత్రాలకు వెళ్లి శివుడిని దర్శించుకుని అక్కడే మాలను విరమణ చేస్తారు. దీక్షలలో అత్యుత్తమైనది శివదీక్ష. సుల్తానాబాద్ మండలంలోని కనుకుల గ్రామంలో



పార్వతి మహాదేవ శివాలయంలో అర్చకులు మహదేవ శర్మ ఆధ్వర్యంలో రథ సప్తమి రోజున శివ భక్తులు శివదీక్ష తీసుకున్నారు. శివమాల ధారణలతో శివాలయాలు కిట కిట లాడుతున్నాయి. లయకారుడైన శివుడి రూపం ధరిస్తే మోక్షం కలుగుతుందని భక్తుల నమ్మకం, అందుకే శుభకరుడైన మహా శివుడిని భక్తులు కొలుస్తారు.

## జమ్మికుంట మండల గ్రామ రెవెన్యూ సహాయకుల నూతన కార్యవకర్గం ఎన్నిక

### -- గ్రామ రెవెన్యూ సహాయకుల మండల అధ్యక్షునిగా కూతురు సంజీవ్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మండల గ్రామ రెవెన్యూ సహాయకుల నూతన కార్యవర్గాన్ని స్థానిక తహశీల్ధార్ కార్యాలయం ప్రాంగణంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జమ్మికుంట మండల రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షునిగా కూతురు సంజీవ్, ఉపాధ్యక్షురాలుగా భోగం తరంగిణి, కోశాధికారిగా మ్యాకమల్ల నవీన్, కార్యవర్గ సభ్యులుగా బిట్ల రమేష్, విజయగిరి, రాజేందర్, కుర్రె నరేష్, నమ్మకాయల రాజు, కొలుగూరి మేరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గం మాట్లాడుతూ.... మాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ రెవెన్యూ సహాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండలంలోని గ్రామ రెవెన్యూ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలకు చిన్ననాటి స్నేహితుల చేయూత

### -రూ.50 వేలు నగదును అందజేసిన స్నేహితులు

కోనరావు పేట,ప్రభాతవార్త



చిన్ననాటి స్నేహితురాలకు కష్టం వచ్చిందని,తెలుసుకోని అండగా ఉంటామని ముందుకు వచ్చారు. ప్రార్థించే పేదువుల కంటే, సాయం చేసే చేతులు మిన్న అన్న చందంగా స్నేహితులందరూ కలిసి కష్టంలో ఉన్న స్నేహితురాలుకు రూ.50 వేల నగదును అందజేశారు. కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన మందాల మమత భర్త సంతోష్‌కు రెండు కిడ్నీలు చెడిపోయి,మంచం పట్టాడు. ఈ విషయం తెలుసుకున్న నిమ్మపల్లిలో పదో తరగతి వరకు చదువుకున్న 2005-06 బ్యాచ్‌కు చెందిన స్నేహితులు కలిసి, మమతకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మండల వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత మాట్లాడుతూ మమత తమతో చదువుకుందని, తనకు కష్టం వస్తే తామంతా అండగా ఉంటామని ముందుకు రావడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సాయంతో పాటు భవిష్యత్తులో ఎలాంటి ఆపద వచ్చిన తాము అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కాగా తోటి స్నేహితులు ఆపదలో ఇలా అండగా ఉండడంతో మమత కన్నీటి పర్యంతమైంది. ఆమె వెంట కాంగ్రెస్ యూత్ నాయకుడు భూమేష్‌తో పాటు యువకులు ఉన్నారు.

## గ్రామ దేవతపోచమ్మ గుడికి శంకుస్థాపన

ప్రభాతవార్త,గంగాధర.



గంఆధర మండలం ర్యాలపల్లి గ్రామ పంచాయితీ కురుమపల్లిలో దేవత పోచమ్మ గుడికి కురుమ సంఘం ఆద్వర్యంలో శంకుస్థాపన చేసినట్లు సంఘం అధ్యక్షులు మొట్టే ఓదేలు ఆదివారం తెలిపారు. గ్రామ దేవతగా కొలిచే పోచమ్మ గుడి నిర్మాణంలో బాగస్వాములు అయిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం ప్రధానాకార్యదర్శి కమాలకర్ కురుమ సంఘం కరీంనగర్ అధ్యక్షులు విజయ:కుమార్ కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## చిరుతల రామాయణ కళాకారులకు పదివేల ఆర్థిక సాయం అందజేసిన బొద్దుల

ఎలిగేడు,ప్రభాతవార్త :



మరుగున పడుతున్న చిరుతల రామాయణాన్ని ముందు తరాలకు అందించేందుకు చిరుతల రామాయణ కళాకారులు శిక్షణ తీసుకోవడం అభినందనీయమని కేసీఆర్ సేవాదలం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ అన్నారు. ఆదివారం జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో పోచమ్మ పూజా కార్యక్రమంలో పాల్గొని కళాకారులకు పదివేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7000 సంవత్సరాల క్రితం త్రితయుగంలో జరిగిన రామయాణనన గాథను భవిష్యత్ తరాలకు అందించాలనే తపనతో కళాకారులకు శిక్షణ ఇస్తున్న సత్తార్ బాయ్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చాతల్లకాంతయ్య, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దండ వెంకటేశ్వర్లు సొల్లు శ్యామ్,లింగయ్య, అంజయ్య, స్వామి,లచ్చుయ్య,కాంతయ్య, కళాకారులు,మహిళలు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమాన్‌పూర్ సర్పంచ్ నీలం సరిత శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నేటి నుంచి ప్రజల సౌకర్యార్థం కమాన్‌పూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నేరాలు-దారుణాలు



## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన ఉపారపు దానియల్ (40) చిన్నాపూర్ గ్రామంలోని పిల్లిగుండ్ల గుట్ట వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు వివరాల ప్రకారం దానియల్ నిత్యం కూలి పనిచేసి జీవించేవాడని,అతనికి ఇద్దరు పిల్లలు,బార్య ఉన్నారని శవాన్ని శవ పంచనామా నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బుగ్గారం ఎస్సై అశోక్ తెలిపారు.


## బహుజన వాదానికి బిఆర్ఎస్‌కు సంబంధం ఏంటి ?

మంథని - ప్రభాతవార్త

బహుజన వాదానికి బిఆర్ఎస్ పార్టీకి ఏం సంబంధం ఉంటుందని కాం గ్రెస్‌పార్టీ బిసిసెల్ నియోజకవర్గం అధ్యక్షుడు గోటికార్ కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. తమ నాయకుడు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును ప్రతిసారి బిఆర్ఎస్ నాయకుడు కులం పేరుతో ధూషించటం సరికాదని అదేవిధంగా బహుజన వాదం బిఆర్ఎస్ పార్టీకి స్వంతం కాదని బిఆర్ఎస్ పార్టీ దొరల పార్టీ అని ఆయన అన్నారు. బహుజన వాదం పేరుతో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పట్ల అనుచితంగా మాట్లాడితే తాము సహించేది లేదని నియోజకవర్గం ప్రజలకు ఎవరు ఏమిటో అంతా తెలుసునని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు సరైన తీర్పు ఇస్తారని ఆయన అన్నారు.

## గడువు తీరిన శీతల పానీయాల విక్రయాలు

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని పలు దుకాణాల్లో గడువు తీరిన శీతల పానీయాలను విక్రయి స్తున్నారు. పట్టణంలోని కిరాణ దుకాణాల్లో, బేకరిల్లో, పాన్ షాపుల్లో గడువుతీరిన శీతల పానీ యాలతో పాటు తిను బండా రాలను విక్రయి స్తున్నారు. గడువుతీరిన శీతల పానీయాలను సేవించిన వారికి ఆరోగ్యం చెడిపోయే ప్రమాదం ఉంది. దీనిపైన ఫుడ్ ఇన్స్‌స్పెక్టర్, ఫుడ్ సేఫ్టీ అధికారులు దృష్టిసారించి గడవుతీరిన వాటిని విక్రయిస్తు వారిపైన చర్యలు తీసుకోవాలని మంథని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్‌గా గుర్రం మల్లారెడ్డి

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామాల్లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్‌గా గుర్రం మల్లారెడ్డిని రెండోసారి ఎన్నుకున్నట్లు పాలకవర్గం ప్రక టించారు. దేవస్థానం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రతి కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహి స్తున్నందున చైర్మన్‌గా రెండోసారి అవకాశం ఇచ్చారని తెలిపారు. సభ్యు లుగా బద్దం మల్లారెడ్డి, సామ రాజేశ్వర్‌రెడ్డి, పెద్ది రాజేశం,ఏలేటి మల్లారెడ్డి,కోమటిరెడ్డి కిషన్‌రెడ్డి, గడ్డం మహిపా ల్‌రెడ్డిలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సింగిరెడ్డి, ఎల్లవ్వా, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,తిరుపతిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, కుమార్‌స్వామి, వెంకట్‌రెడ్డి,రాజేశ్వర్‌రెడ్డి లతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చేపలు పట్టడానికి వెళ్లి వ్యక్తి మృతి

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన కోటరాజు 40 అనే వ్యక్తి శనివారం సాయంత్రం చేపలు పట్టడానికి ఇంటిలో నుండి వెళ్లి చెరువులో పడి మృతి చెందినట్లు జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మృతుడు చేపలకు వెళ్లి ఎంతకు తిరిగి రాకపోవడంతో చెరువు దగ్గరికి వెళ్లి చూడగా చెప్పులు ఉండగా అనుమానంతో చెరువులో వెతికించగా శవం దొరికింది అన్నారు. మృతుడు భార్య కోట స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పోటీ పరీక్షకు హాజరువుతున్న అభ్యర్థుకు స్క్రీనింగ్ టెస్ట్

### ఫోకస్ అకాడమి

నల్లగొండ కల్చరల్,29జనవరి,(ప్రభాతవార్త):



పట్టణంలోని ఎలిమినేటి మాధవరెడ్డి పోలీస్ ఆడిటోరియంలో గ్రూప్4 పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఫోకస్ అకాడమి ఆధ్వర్యంలో ఆదివారం స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు స్థానిక వార్డు కౌన్సిలర్ యామా దయాకర్, మాజి మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ దుబ్బ అశోక్ సుందర్, నల్లగొండ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యులు అయితగాని స్వామి గౌడ్, దర్వేశిపురం రేణుక ఎల్లమ్మగుడి మాజి చెర్మన్ కంచరకుంట్ల గోపాల్‌రెడ్డి, రిటైర్డ్ వార్డెన్స్ సంఘం అధ్యక్షుడు పాదురి ఇంద్రసేనారెడ్డి, ప్రముఖ కవి మునాస వెంకన్న, ఏపిఎస్ అమరేంద్ర మోహన్, పిఏ రాంప్రసాద్,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం పట్టణ అధ్యక్షుడిగా ఎల్లబోయిన

తుంగతుర్తి, జనవరి 29, (ప్రభాతవార్త):

తుంగతుర్తి మున్నూరుకాపు సంఘం పట్టణ కమిటీ అధ్యక్షుడిగా ఎల్లబోయిన బిక్షం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆ సంఘం ఆధ్వర్యంలో పట్టణ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు.



అధ్యక్షుడిగా ఎల్లబోయిన బిక్షం, గౌరవాధ్యక్షులుగా కాసం మల్ల య్య, కోల వెంకటరామ నర్సయ్య, షేర్రి సూర్యప్రకాష్, ఎల్లబోయిన అజయ్, రాజేంద్రప్రసాద్, ఉపా ధ్యక్షులుగా గుజ్జ వేణు, పెదబోయిన అజయ్, పప్పుల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర నాగయ్య, కోశాధి కారిగా గుజ్జ బాస్కర్, కార్యదర్శులుగా నెల్లురు ప్రకాశం, చెవ్వ వెంకటేశ్వర్లు, ఆకుల్ రమేష్, కోల నరేందర్‌తో పాటు మరో 15 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ మేరకు అధ్యక్షులు బిక్షం మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేయడంతో పాటు సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. త్వరలో తుంగతుర్తిలో మున్నూరు కాపు సంఘం భవనాన్ని ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తనని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## గౌడ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా సోమన్న

ఆత్మకూర్ఎస్, జనవరి 29, (ప్రభాతవార్త):



గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా మండల పరిధిలోని నసీంపేట గ్రామానికి చెందిన దంతూరి సోమన్న ఎంపికయ్యారు. ఆదివారం నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన జిల్లా సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. అనంతరం ఆత్మకూర్ విలేకరులతో ఆయన మాట్లాడుతూ గౌడ గీత కార్మికులకు 5000 రూపాయలు ప్రతి గ్రామానికి 5 ఎకరాలు భూమిని ప్రభుత్వ కేటాయించాలన్నారు. చట్టసభల్లో 40 శాతం రిజర్వేషన్ కల్పించి గీత కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనివ్వాలని డిమాండ్ చేశారు. చౌగాని శ్రీనివాస్‌గౌడ్ చిత్తలూరి విజయ్‌కుమార్‌గౌడ్, వెంకటేశ్వర్లుగౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిక పట్ల మండల అధ్యక్షులు జలగం మల్లేష్, ఆ సంఘం నాయకులు బిక్షంగౌడ్, ప్రవీన్‌గౌడ్, లింగయ్యగౌడ్, జానయ్య, వెంకటనర్సు, /శ్రీను, వెంకన్నలు హర్షం వ్యక్తం చేశారు.

## ఆహార అలవాట్లపై అవగాహన

### ఆరోగ్యభారతి

చింతపల్లి,29జనవరి,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని మాల్ వెంకటేశ్ నగర్‌లో గల పబ్బతి ఆంజనేయస్వామి మందిరంలో నేటి సమాజంలోని మానవుని ఆహార అలవాట్లపై ఆరోగ్యభారతి వారి ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు శ్రీరంగాచార్యులు ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడుతూ అనారోగ్య బారిన పడకుండా ఉంటటానికి ఎలాంటి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలో వివరించారు. నేటి సమాజంలో సైన్స్ విజ్ఞానం పెరిగిపోతున్న దృష్ట్యా మానవుని ఆహారపు అలవాట్లుకూడా మారిపోతున్నాయని, దీంతో ఎంతో కాలం మనుగడ సాధించలేకపోతున్నారని , సమయ పాలన లేకుండా తీసుకునే ఆహార అలవాటులో మార్పులు చేర్పులతో మానవుడు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితులు ఎదురవుతున్నాయని తెలిపారు. శారీరక శ్రమతో పాటు ఆహార అలవాట్లను మార్చుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు భగద్గీత పుస్తకాలను పంపిణీ చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవేంద్రానంద దాస్, రిటైర్డ్ ఉద్యోగి శ్యామ్ సుందర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామశాఖల ఏర్పాటు

చింతపల్లి,29జనవరి,(ప్రభాతవార్త):

చింతపల్లి కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని



పలు గ్రామాలలో గ్రామశాఖలు ఏర్పాటు చేయడం జరిగింది. బోటిమీది తండా, పాలెం తండా, మాదనాపురం ,చాకలి శేరిపల్లిలలో గ్రామశాఖలు ఏర్పాటు చేశారు. బోటిమీది తండా గ్రామ శాఖ అధ్యక్షుడిగా నేనావత్ జవహర్, ప్రధాన కార్యదర్శిగా బానావత్ శ్రీకాంత్, కోశాధికారిగా నేనావత్ గోపాల్, పాలెం తండా గ్రామ శాఖ అధ్యక్షుడిగా సబావత్ శంకర్, ,ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ నర్సింహ్మా, కోశాధికారిగా ఇస్లావత్ రెడ్డిని ఎన్నుకున్నారు. మదనాపురం గ్రామ శాఖ అధ్యక్షుడిగా మాదరగోని వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా పడాల జంగయ్య, కోశాధికారిగా డెరెంగుల యాదగిరిని ఎన్నుకున్నారు. చాకలి శేరుపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా బూడిద చినవెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా మద్దెల శ్రీను, కోశాధికారిగా బోలగోని యాదయ్యని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, వర్కింగ్ ప్రెసిడెంట్ కాసారపు శ్రీను, జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి, గడ్డం పురుషోత్తం రెడ్డి, అంగిరేకుల గోవర్ధన్, వెంకటయ్యగౌడ్, శేఖర్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ ఎల్.వెంకటయ్య, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ యాదవ్, మాజి జెడ్‌పిటిసి హరినాయక్, జంగిటి నరసింహ్మా, నల్ల సుదాకర్‌రెడ్డి, మాజి ఎంపిటిసి గుణమోని కొండల్ యాదవ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రజలపై పన్నుల భారం

### ఏసిడి చార్జీలు కాదు కెసిఆర్ పన్నులు
### ఏసిడి చార్జీలు చట్ట విరుద్ధం
### ఈనెల 31న నిర్వహించే ధర్నాలో వినియోగదారులు, రైతులు పాల్గొనాలి
### పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రభుత్వం ప్రజలపై ఏసిడి చార్జీలు అంటూ పన్నుల భారం మోపడం సరికాదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. జగిత్యాల పట్టణంలోని ఇందిరాభవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వినియోగించుకునే 40 శాతం విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నారని జీవన్‌రెడ్డి అన్నారు. రామగుండం, కొత్తగూడెంలో విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంటు సరఫరా చేస్తున్నారా అని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యాదాద్రి నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ రాష్ట్రానికి గుదిబండగా మారనుంద న్నారు. యాదాద్రి ప్లాంట్‌తో రాష్ట్ర ప్రజలపై రూ. 40 వేలు కోట్ల భారం మోపారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైఫల్యం కప్పిపుచ్చు కునేందుకు 300 యూనిట్ల కన్న తక్కువ వినియోగించు కున్న వారిపై ఏసిడి చార్జీలు విధిస్తున్నారన్నారు. చరిత్రలో ఔరంగజేబు జుట్టు పన్ను విధించారని ప్రస్తుతం సిఎం కెసిఆర్ సామాన్యుడిపై ఏసిడి చార్జీలు విధిస్తున్నారని ఇది కెసిఆర్ పన్ను అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం సహకరించడం లేదనే నెపంతో సిఎం కెసిఆర్ తెలంగాణ ప్రజల హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో 110 మంది ఎమ్మెల్యేల బలం ఉన్నప్పుడే తెలంగాణ ప్రజల హక్కులను పరిరక్షించలేని నప్పుడు ఇంకెప్పుడు రక్షిస్తారని సిఎం కెసిఆర్‌ను నిలదీశారు. తెలంగాణ ప్రభుత్వం తన అస మర్థతను, వైఫల్యాన్ని కప్పి పుచ్చు కునేందుకు నిరుపేదలపై ఏసిడి చార్జీలు పేరిట బారం మోపడాన్ని ఈనెల 31న జగిత్యాలలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా చేపట్టనున్నామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తెలిపారు. విద్యుత్ వినియోగ దారులు, రైతులు ధర్నాలో పాల్గొని విజయ వంతం చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పిసిసి సభ్యులు గిరినాగభూషణం, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మిదేవేందర్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెప్లి దుర్గయ్య, పిసిసి మైనారిటీ కార్యదర్శి మోయిజొద్దీన్, పిసిసి ఎన్ఆర్‌ఐ సెల్ కన్వీనర్ చాంద్‌పాషా, బీర్‌పూర్ మండల అధ్యక్షుడు, ఎంపిపి మసర్తి రమేష్, వైస్ ఎంపిపి లక్ష్మణ్‌రావు, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు గుండా మధు, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు మన్సూర్, పట్టణ అధ్యక్షుడు నేహాల్, మాజీ కౌన్సిలర్లు గాజుల రాజేందర్, రమేష్‌రావు, పుప్పాల అశోక్, రాదాకిషన్, మున్నవర్తక సంఘం అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్, బింగి రవి, నక్క జీవన్, శేఖర్, తాజొద్దీన్, మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు తోపారపు రజనీకాంత్, బషీర్ పాల్గొన్నారు.

## కళ్యాణ మండపానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామ మున్నూరుకాపు యువజన సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే



డా. సంజయ్‌కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్లో కలిసి మున్నూరుకాపు కుల సంఘ భవనం, కళ్యాణ మండపానికి నర్సింగా పూర్‌లో స్థలం కేటా యించాలని వినతి పత్రాన్ని అంద జేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్.

జగిత్యాల వార్త

# బిసిలపై అవమానాలను ఖండిస్తున్నాం

## బిఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జక్కని సంజయ్‌కుమార్



*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

బహుజన బిడ్డ,బీసి బిడ్డ,పద్మశాలి బిడ్డ డా.భోగ శ్రావణి కన్నీళ్లకు కారణమైన అధికార వర్గాలకు ప్రజలు తప్పకుండా బుద్ధి చెబుతారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు.ఆదివారం బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జీ మద్దెల నారాయణ ఆధ్వర్యంలో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేసిన డాక్టర్.భోగ శ్రావణిని కలిసి సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సబ్బండ వర్ణాలు ఉద్యమం చేశాయని,ఉద్యమ ప్రారంభ సమయంలో దిక్కులేని కేసిఆర్‌కు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశ్రయం కల్పించారని నేడు అదే జాతిని కెసిఆర్ విస్మరించారని,రూ.40 లక్షల జనాభా గలిగిన పద్మశాలిలకు ఒక్క ఎమ్మెల్యే లేకపోవడం సిగ్గు చేటని,పైపెచ్చు అడుగడుగున బిసిలను పద్మశాలీలను ఈ ప్రభుత్వం అవమానపరుస్తూ వస్తున్నదని కేటిఆర్ మంత్రి హోదాలో ఉండి విశ్వకర్మలను అవమాన పరిచాడని, టిఆర్ఎస్ ఎమ్మెల్యే నల్లపు రెడ్డి నరేందర్, పద్మశాలిల ఆత్మగౌరవ ప్రతీకైన మగ్గం పైన కాలుపెట్టి అవమాన పరిచారని బిసిలను అవమాన పరుస్తూ వారి ప్రాతి నిధ్యాన్ని దోచుకుంటున్న ఈ అధికార నాయకులను తప్పకుండా ప్రజలు బొందబెడతారని అన్నారు.బహుజన బిడ్డ డా.భోగ శ్రావణికి తమ సంపూర్ణ సంఘీభావం తెలుపుతున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఉపాధ్యాక్షులు దేవ్ సింగ్ రథౌడ్,కరీంనగర్ జిల్లా ఉపాధ్యాక్షులు బండారి సదానందం,జగిత్యాల .నియోజకవర్గం ఇంచార్జీ చంద్రశేఖర్,పట్టణ అధ్యక్షులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణికి సంఘీభావం

### తెలిపిన గొల్లపల్లి పద్మశాలి సంఘం

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం పిలుపు మేరకు ఛలో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణికి సంఘీభావంగా ఆదివారం గొల్లపల్లి మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జగిత్యాలకు వెళ్లి శ్రావణికి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా గొల్లపల్లి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు కస్తూరి సత్యం,పట్టణ అధ్యక్షులు అంకం భూమయ్య మాట్లాడుతూ పద్మశాలి కుల బాంధవులు మీ వెంటే ఉంటారని మీకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ యువజన సంఘం అధ్యక్షులు అంకం రవి,గణేష్,రాజు,గుండేటి మనోహర్, ఎల్లె కిరణ్,చౌటుపల్లి రఘునందమ్,ఎనగందుల సాయికృష్ణ, అరుణ్,తదితరులు పాల్గొన్నారు.

## నాగరాజుకు జాతీయ పురస్కారం

*కోరుట్ల, ప్రభాతవార్త*



ఆకలి అన్న వారికి అన్నదానం చేస్తూ... రక్తం అవసరమన్న వారికి రక్తదానం చేస్తూ, చేయిస్తూ... బీఆర్ఎస్ పార్టీ యూత్ కార్యదర్శిగా పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తూ, కోరుట్ల సేవాదళ్ సంస్థను స్థాపించి తనవంతు సేవలందిస్తున్న పట్టణానికి చెందిన 30సంవత్సరాల లోపు యువకుడు పుప్పాల నాగరాజు జాతీయ పురస్కారం అందుకున్నాడు. పలు రంగాల్లో పుప్పాల నాగరాజు చేస్తున్న సామాజిక సేవలను గుర్తించిన యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ హుస్నాబాద్, స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్‌ల జయంతి ఉత్సవాల సందర్భంగా "సూ ఫ్రర్తి సేవా రత్న జాతీయ పురస్కారం" అందుకున్నాడు. అవార్డు అందు కున్న నాగరాజు మాట్లాడుతూ తాను భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడు తానన్నారు. ఈ కార్యక్ర మంలో గిన్నీస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత వంగల శాంతికృష్ణఆచార్య, ప్రపంచ ప్రఖ్యాత నృత్య కళాకారిణి డాక్టర్ వెంపటి శ్రావణి, యువ చైతన్య సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పాలోజు రాజ్‌కుమార్, కళ్లెం లక్ష్మణ్, జొన్నగోని యాదగిరిగౌడ్, సొసైటీ అధ్యక్షులు వల్లబోజు మోహన్‌రావు పాల్గొన్నారు.

## డయాలసిస్ సెంటర్ ప్రారంభించాలి

*నేరేడచర్లరూరల్ జనవరి 29 ప్రభాతవార్త*

సూర్యపేట జిల్లా నేరేడుచర్ల మండలకేంద్రంలో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించాలని డయాలసిస్ పేషెంట్లు నారాయణరెడ్డి, జానీ, పి.కృష్ణయ్యలు కోరుతున్నారు. ప్రజలకు సమీప దూరంలో డయాలసిస్ కేంద్రంలేకపోవడం వలన మూత్రపిండాల వ్యాధిగ్రస్తులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేరేడుచర్లలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును, ముఖ్యమంత్రి కెసిఆర్‌ను, ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌ను కోరుతున్నారు.

## ఉపాధ్యాయుల బదిలీలు,ప్రమోషన్లు సజావుగా నిర్వహించాలి: తపస్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు సజావుగా నిర్వహించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా శాఖ కోరింది.ఈ మేరకు ఆదివారం జెడ్పి క్యాంపు కార్యాలయంలో ఉపాధ్యాయ బదిలీల కమిటీ చైర్మన్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌కి వినతిపత్రం అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గైడ్లైన్లకు అనుగుణంగా బదిలీలు,ప్రమోషన్ల ప్రక్రియ నిర్వహించాలని జిల్లాలో ఉన్న అన్ని ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని,ఉపాధ్యాయులు మెడికల్ ధృవపత్రాలు పొందే సమయంలోఓ మెడికల్ బోర్డులో ఇబ్బందులు ఎదురుకాకుండా ఏర్పాట్లు చేయాలని,సినియార్టీ లిస్టులను పొరపాట్లు లేకుండా ప్రకటించాలని జిల్లా విద్యాధికారి కార్యాలయంలో అప్పటికప్పుడు తలెత్తే టెక్నికల్,ఇతర సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని,ఈ కౌంటర్ నిత్యం అందుబాటులో ఉండాలని కోరారు.ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి కవి సూచనలు సలహాలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు ఆయిల్నేని నరేంధర్‌రావు,జిల్లా అధ్యక్షులు బోనగిరి దేవయ్య,ప్రధాన కార్యదర్శి బోయినిపెల్లి ప్రసాదరావు,రాష్ట్ర ఉపాధ్యాక్షులు వొడ్నాల రాజశేఖర్,రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్ ఏలిగేటి రాజేంద్రప్రసాద్,జిల్లా కోశాధికారి గడ్డం మహిపాల్‌రెడ్డి,జిల్లా బాధ్యులు పుప్పాల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త*



మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో శ్రీరాజరాజేశ్వరస్వామి వేములవాడ దత్తత దేవాలయం శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ బ్రహోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. కాగా స్వామి వారి పుష్పయాగం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు పాల్గొని ఆలయంలో ప్రదక్షణ చేసి, మొక్కులు తీర్చుకున్నారు. కాగా ఆలయ కమిటీ పక్షాన ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాలల్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, సీనియర్ నాయకులు నక్క నర్సయ్య, తెలు రాములు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యమధర్మరాజు ఆలయంలో రుద్రాభిషేకం

*ధర్మపురి,ప్రభాతవార్త :*



భరణి నక్షత్రం పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన యమధర్మరాజు ఆలయంలో స్వామివారికి ఆదివారం అర్చకులు రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో వేద పండితులు, అర్చకులు స్వామివారికి మన్యసూక్తం, ఆయుష్య సూక్తంతో అభిషేకం నిర్వహించారు. అనంతరం హోమం, హారతి, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో యమధర్మరాజు ఆలయంతో పాటు లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్న జాతర మహోత్సవం

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త*



మండలంలోని సంగెం గ్రామంలో మల్లన్న జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు, పసుపుతో అభిషేకాలు చేపట్టారు. గ్రామస్థులు, భక్తులు పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపుగా వచ్చి స్వామివారికి సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ జాతరలో పాల్గొన్న భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబందు గ్రామ అధ్యక్షుడు సుదవేని భూమయ్య, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల పట్టివేత

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ పట్టణం నాంపల్లిలో బహిరంగ స్థలంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించి ఆరుగురిని పట్టుకున్నట్లు పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటేష్ తెలిపారు. నాంపెల్లికి చెందిన పులి శ్రీనివాస్, తిప్పాపూర్‌కు చెందిన జవ్వాజి ప్రకాష్, ఇల్లంతకుంటకు చెందిన మామిడి సురేష్, వేములవాడ పట్టణం జాత్రాగౌండ్‌కు చెందిన దొగ్గెల యుగేందర్, కోనరావుపేటకు చెందిన యాస ప్రశాంత్, సిరిసిల్ల సంజీవయ్యనగర్‌కు చెందిన పెరుమాండ్ల ప్రవీణ్‌లను పట్టుకొని వారి వద్ద నుండి రూ.15,950 నగదు, ఆరు మొబైల్ ఫోన్లు, 5 బైక్‌లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మెటుపల్లి వార్త



## ఐఐటి గౌహతి నుండి డాక్టరేట్ పొందిన మెట్‌పల్లి వాసి

### -అభినందించిన పలువురు ప్రముఖులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రాంపల్లి శ్రీనివాస్-లలిత దంపతుల కుమారుడు రాంపల్లి మనోజ్‌కుమార్ ఐఐటి గౌహతి నుండి డాక్టరేట్ డిగ్రీ పొందాడు. అతని రీసెర్చ్ హై క్వాలిటి జర్నల్స్‌లో పబ్లిష్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మనోజ్‌కుమార్ మాట్లాడుతూ పవర్ ఇంజనీరింగ్ విభాగంలో అప్టిమాల్ రూల్ బేస్ట్ ఎనర్జీ మేనేజ్మెంట్ అండ్ వొల్టాజ్ కంట్రోల్ యూజింగ్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ అండ్ స్మార్ట్ పవర్ కన్వర్టర్ అనే ప్రాజెక్టు సబ్మిట్ చేసి డాక్టరేట్ పొందానని డాక్టరేట్ రావడం తనకు చాలా అనందంగా ఉందన్నారు. కాగా ప్రస్తుతం మనోజ్‌కుమార్ హైదరాబాద్‌లోని బివిఆర్ ఐటి కాలేజ్ ఫర్ ఉమేన్స్‌లో అసిస్టెంట్ ప్రొపెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. రాంపల్లి మనోజ్‌కుమార్‌కు డాక్టరేట్ రావడంతో పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, వ్యాపారవేత్తలు అభినందనలు తెలియజేశారు.

## నేడు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం


ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండలంలోని వేములకుర్తి గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంను నేడు ఏర్పాటు చేసినట్లు క్లబ్ ఆధ్యక్షుడు ఏలేటి చిన్నారెడ్డి ఆదివారం తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రేకుర్తి కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేములకుర్తి గ్రామ పంచాయితీ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరంను నిర్వహించి అవసరం ఉన్న వారికి కంటి పరీక్షలు నిర్వహించి కంటి ఆపరేషన్ ఆవసరం ఉన్న వారిని రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేయించి ఎలాంటి ప్రయాణ ఖర్చులు లేకుండా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి ఆవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు అంకతి భరత్‌కుమార్, ఆరె రమేష్, సభ్యులు పాల్గొన్నారు.

## కురుమ సంఘ భవనానికి భూమి పూజ

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని కోరుటపల్లి గ్రామంలో కురుమసంఘ భవనానికి ఆదివారం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు. భూమి పూజ కార్యక్రమానికి కోరుటపల్లికి వచ్చిన సందర్భంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా ఒగ్గుకళాకారులు చేసిన విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. భూమి పూజ అనంతరం గ్రామంలోని అన్ని కుల సంఘాల నాయకులు బండి సంజయ్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మన్నెదర్శన్‌రావు, పార్టీ మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, బిజేపి పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు మేకల ప్రభాకర్, బొమ్మ శ్రీరామ్, చక్రవర్తి పార్టీ మండల అద్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి ఎంపిటిసిలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిజిఎల్‌బికెఎస్-ఐఎఫ్‌టియు రాష్ట్ర 11వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖనిలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో ఆదివారం తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్‌టియు) 11వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.క్రిష్ణ మాట్లాడుతూ సింగరేణి గని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, హక్కుల పరిరక్షణ కోసం గత 40 సంవ్సరాలుగా కార్మికులను చైతన్య పరుస్తూ, సంఘటితం చేస్తూ సమరశీల పోరాటాలు నిర్వహించి నేటికి విప్లవ కార్మిక సంఘంగా నిలబడ కలిగిందని, అనేక ఆటు పోట్లు ఎదుర్కొంటూ సంఘ నిర్మాణాన్ని పటిష్టవంతం చేసుకోవడానికి ఫిబ్రవరి 4న టిజిఎల్‌బికెఎస్ రాష్ట్ర 11వ మహాసభలను గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరుపుకోబోతుందని, దేశంలో కార్మిక వర్గంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించుకోవడం కోసం ఈ మహాసభలు తోడ్పడుతాయని, సింగరేణి కార్మికుల సమస్యలపై అనేక నిర్ణయాలు తీసుకొని ఈ మహాసభ ముందుకు పోతుందని, ఈ మహాసభ విజయవంతంకై ఆర్థికంగా కార్మికులు విరాళాలు ఇచ్చి మహాసభలకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఈ.నరేష్, ఎం.కొమురయ్య, ఎండి.యూసుఫ్, ఎన్‌సి.బాబు, పి.మొండన్న, చింతల శేఖర్, ఐ.సాంబయ్య, ఎస్.రాజన్న, సిహెచ్.అబేద్నెగో, బి.రమేష్, ఎన్.మల్లేశం, రాంకీ, శివ కుమార్, శ్రీకాంత్, జనగామ రాజన్న, కాజిపేట ధర్మేందర్, రవితేజ, లక్ష్మణ్ తదితరులున్నారు.

## జాగృతి యువనేత మల్లేష్‌యాదవ్‌కు జీవతి సాఫల్య జాతీయ పురస్కారం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



జాగృతి యువనేత యూత్ జిల్లా అధ్యక్షుడు గణవేని మల్లేష్‌యాదవ్ జీవిత సాఫల్య జాతీయ పురస్కారం ఆదివారం అందు కున్నారు. యువ చైతన్య వేల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకా నంద, నేతాజీ సుభాస్ చంద్రబోస్ జయంతి సందర భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో నిర్వహించిన జాతీయ పురస్కారాల ప్రధానోత్స వ వేడుకల్లో గిన్నిస్ బుక్ రికార్డ్ అవార్డు గ్రహీత డా.వంగల శాంతి కృష్ణ ఆచార్య, నిర్వహకులు పోలోజ్ రాజ్‌కుమార్‌చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. కాగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఆశీస్సులతో, సహకారంతో పలు సేవకార్యక్రమాలు నిర్వహించి ఇట్టి అవార్డు అందుకున్నట్లు మల్లేష్‌యాదవ్ తెలిపారు. ఈ సందర భంగా తనకు సహకరించిన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, జాగృతి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా పోచమ్మకు చలిబోనాలు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని పోచమ్మ ఆలయం వద్దకు వేకువ జామున నుంచే మహిళ భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి చలిబోనాలను భక్తిశ్రద్ధలతో సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మాఘ మాసంలో వచ్చే అమావాస్య తర్వాత గ్రామ దేవత పోచమ్మ తల్లికి చలిబోనాలు సమర్పించడం ఇక్కడ అనవాయితీ. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## ఖమ్మంపల్లి సర్పంచ్‌కు ఘన సన్మానం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి సర్పంచ్ సముద్రాల రమేష్‌ను శనివారం ఘనంగా సన్మానించారు. ఖమ్మంపల్లి సర్పంచ్‌గా ఎన్నికై బాధ్యతలు చేపట్టి నేటికి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లోని మణికొండలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మరో కార్యక్రమంలో ఆయనను తోటి కుల బాంధవులు, రాజకీయ నాయకులు, బంధువులు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి, ఘనంగా సన్మానించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో కైలాసం చంద్రయ్య సరోజన దంపతులు, రాజిరెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్రవీణ్, రాజేష్, రవీందర్, మొండయ్య దంపతులు తదితరులున్నారు.

## కళ్యాణ మండప నిర్మాణానికి బిజెపి నియోజకవర్గ ఇంచార్జి భూమి పూజ

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని ఆత్మకూర్‌లో మున్నూరు కాపు సంఘ కళ్యాణ మండప నిర్మాణానికి బిజెపి నియోజకవర్గ ఇంచార్జి డాజెఎన్.వెంకట్, మాజీ జడ్పిటిసి జెఎన్.సునీత వెంకట్‌లు భూమిపూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య, రాష్ట్ర సహా కార్యదర్శి అర్గుల్ రాజేంధర్, మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, సర్పంచ్‌లు ఆకుల శ్రీనివాస్, ఆకుల రాజరెడ్డి, ఉపసర్పంచ్ మహేష్, లింగం మల్లాపూర్ మండల నాయకులు మార్గం నరేష్, శంకర్, కోట రమేష్, మెట్‌పల్లి నాయకులు జెట్టి రూపేష్, కొమొరెడ్డి శేషు, మండల నాయకులు కోల రాజేంధర్, సంఘ అధ్యక్షుడు మాసం రాములు, సభ్యులు మారిశెట్టి మోహన్, సుర శ్రీను, దిలిప్, పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పథకాలు అందుకున్న ట్రాఫిక్ ఎస్ఐ దత్తు ప్రసాద్ శర్మ, లాండ్ అండ్ ఆర్డర్ ఎఎస్ఐ రవీందర్ రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



74వ గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో భాగంగా ఉత్తమ సేవలకు గాను రామగుండం కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లిలో ట్రాఫిక్ విభాగంలో ఎస్ఐగా పని చేస్తున్న దత్తు ప్రసాద్ శర్మ, పెద్దపల్లి టౌన్‌లో ఎఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రవీందర్ రావులు రామగుండం డిసిపి అఖిల్ మహాజన్ చేతుల మీదుగా సేవా పథకాలు అందుకున్నారు. దీంతో తోటి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## గౌడ సంఘం నాయకుల పరామర్శ

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

కాళేశ్వరం మాజీ చైర్మన్ రాజబాబు గౌడ్ తల్లి ఇటీవల మృతి చెందగా, మహా దేవపూర్‌లో అతని నివాసంలో ఆయనను ఆదివారం అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్ర గౌడ్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు గుడిసెల రమేష్ గౌడ్‌లు పరామర్శించారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడు భూసరవేణి రమేష్ గౌడ్, జాతీయ బిసి సంక్షేమ సంఘం పొన్నం ప్రసాద్ గౌడ్, కాటారం సింగల్ విండో మాజీ చైర్మన్ బొమ్మ మల్లారెడ్డి, రాకేష్ తదితరులున్నారు.

# ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తిమ్మాపూర్ మండల అధ్యక్షుని ఎన్నిక



తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంతడపుల సంపత్ ఆధ్వర్యంలో సంఘ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్, జిల్లా అధ్యక్షులు సాంబారి కొమురయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుంచు లత శ్రీ, నాయకులు సంగుపట్ల మల్లేశం, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కుంబాల లత హజరైన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... తిమ్మాపూర్ మండలంలో అంబేద్కర్ యువజన సంఘం బలోపేతానికి కృషి చేయాలని ప్రతి గ్రామంలో కమిటి వేసి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ నూతన అధ్యక్షుడిగా పారునంది జలపతి, గౌరవ అధ్యక్షులుగా బొర్ర రవీందర్, గౌరవ సలహదారులుగా దుర్గం రాయమల్లు, ప్రధాన కార్యదర్శిగా దుర్గం అశోక్, ఉపాధ్యక్షులుగా తూర్పాటి అజయ్, తాళ్ళపల్లి నంద కిషోర్, కార్యదర్శులుగా తాటిపల్లి సంపత్ కుమార్, కండే అజయ్, సంయుక్త కార్యదర్శులుగా ఆసంపల్లి అశోక్, కోశాధికారిగా గాజ సాగర్, ప్రచార కార్య దర్శిగా అలువాల సంపత్, కార్యదర్శి సభ్యులుగా దప్పు తిరుపతి, ఎల్కపల్లి లక్ష్మణ్, గోదారి కనకయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం సంఘం కోసం కృషి చేసిన కోయడ మురళిని జిల్లా సహాయ కార్య దర్శిగా, మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జీగా గంగిపల్లి సంపత్‌ను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కనకం విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి గరిగే ప్రభాకర్, శంకరపట్నం మండల అధ్యక్షులు గొట్టె అర్జున్, ప్రధాన కార్యదర్శి దేవునూరి కుమారస్వామి, కిన్నెర అంజి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అభ్యర్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-భీం ఆర్మీ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్**

కోనరావుపేట,ప్రభాతవార్త



ప్రభుత్వం విడుదల చేసిన పోలీస్ నోటిఫికేషన్లలో చాలా అవకతవకలు జరిగాయని, వీటి పై ప్రభుత్వం వెంటనే స్పందించి పోలీస్ అభ్యర్థులకు న్యాయం చేయాలని భీం ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత నోటిఫికేషన్ కన్న ఈ నోటిఫికేషన్ ఈవెంట్స్‌లో కొలతలు ఎక్కువ పెట్టడం వల్ల లక్షలాది మంది పోలీస్ అభ్యర్తులు ఉద్యోగాలకు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ఆర్మీకి పెట్టిన నిబంధనలను పోలీస్ సెలక్షన్ పెట్టడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిబంధనల పై పునరాలోచనలు చేసి పోలీస్ అభ్యర్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈసమావేశంలో నరేష్, వినోద్‌చ,శేఖర్, దేవరాజులు ఉన్నారు.

## అధికారుల అండా

**అక్రమంగా మట్టి దందా..**

కోనరావుపేట,ప్రభాతవార్త





కోనరావుపేట మండలం ధర్మారం గ్రామ శివారులో గల పట్టా భూమి నుండి ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నిర్మాణం క కోసం ఎలాంటి అనుమతులు లేకుండా రెవెన్యూ అధికారుల అండదండలతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. ధర్మారం గ్రామ శివారులోని హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తుండగా, దానికి గ్రామానికి చెందిన జేసీబీ సహాయంతో పాటు 18 ట్రాక్టర్లలో మట్టిని తరలిస్తున్నారు. దీంతో అనుమతులు లేకుండా మట్టిని ఎలా తరలిస్తారనే స్థానికులు అధికారులు ఫిర్యాదు చేశారు. దీంతో రెవెన్యూ సిబ్బంది, ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి మట్టిని తరలిస్తున్న వాహనాలను అడ్డుకున్నారు. దీని పై తహసీల్దార్ నరేందర్‌ను వివరణ కోరగా ధర్మారం గ్రామంలో ఫంక్షన్ హాల్‌కు మట్టిని తరలించడంలో ఎవరూ కూడా పర్మిషన్ తీసుకోలేదని, దీనిపై తహసీల్దార్ జేసీబీ, వాహనాలను స్టేషన్‌కు తరలించాలని పోలీసులకు ఆదేశించినట్లు తెలిపారు. దీనికి సహకరిస్తున్న స్థానిక నాయకులతో పాటు అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## అపూర్వం, సమ్మేళనం

**-- 20 ఏళ్ళకు ఒక్కచోట కలిసిన విద్యార్థులు....**

**-- గత స్మృతుల నెమరేత**

**-- గురువులకు సన్మానం**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



2002 - 03వ సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 20 ఏళ్ళ తర్వాత ఒక్కచోట కలిశారు. చిన్న పిల్లల్లా మారి నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. మండలంలోని అలుగునూర్ గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన టీచర్లను సమ్మేళనానికి ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించారు. బడిలో బాల్యాన్ని గుర్తు చేసుకున్న ఎందరో విద్యార్థులు, తమను ఇంత ఎత్తుకు చేర్చిన గురువులకు తాము ఎల్లకాలం రుణపడి ఉంటామని చెప్పారు. తదనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ.... నేటి సమాజంలో మానవతా విలువలు తగ్గుతూ పోతున్నాయని ఆవేదన చెందారు. భవిష్యత్ తరాలకు మంచిని నేర్పే యువతగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కార్పొరేటర్ సల్ల శారదా రవీందర్, కేడిసిసిబి డైరెక్టర్ సింగిరెడ్డి స్వామిరెడ్డి హాజరై వారి బాల్యస్మృతులను వేదికపై పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘుశంకర్ రెడ్డి, రాజిరెడ్డి, మునయ్య, రమాదేవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## గవర్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

**- బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ**

చొప్పదండి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రప్రథమ పౌరురాలు గవర్నర్ తమిళసై పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మి నారాయణ డిమాండ్ చేశారు. గవర్నర్‌కు మహిళా లోకానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేకుంటే ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేసి ప్రభుత్వ కార్యకలాపాలు స్తంబింప చేస్తామని అన్నారు. బాద్యత యుతమైన ఎమ్మెల్సీ పదవిలో ఉండి గవర్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న మహిళా గవర్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిక్‌రెడ్డిని భర్తరఫ్ చేయడంతో పాటు చట్ట పరంగా కేసు నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర పోలీస్‌శాఖకు విజ్ఞప్తి చేశారు.




## అగ్నిపత్‌లో ఉద్యోగం సాధించిన రాకేష్‌కు ఘనంగా సన్మానం

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని గంగిపల్లి గ్రామానికి చెందిన బుర్ర రాకేష్ వాలీబాల్ జాతీయ క్రీడాకారుడు, అగ్నిపత్‌లో ఉద్యోగం సాధించినందుకు గ్రామ ఎంపీటీసీ రంగు భాస్కరచారి ఆదివారం ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ రంగు భాస్కరచారి మాట్లాడుతూ గ్రామానికి చెందిన బుర్ర రాకేష్ జాతీయ స్థాయిలో వాలిబాల్‌లో రాణించి గ్రామానికి మంచిపేరు తీసుకువచ్చాడని అభినందించారు. గ్రామ యువత బుర్ర రాకేష్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రావుల కొమురెల్లి, బండ రాజిరెడ్డి, మూల హరిగౌడ్, గ్రామ యువకులు పాలో న్నారు.

## సర్పంచ్ వంశీధర్‌రెడ్డిని పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని కొండపల్కల గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం



అధ్యక్షుడు నల్ల వంశీధర్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి ఇటీవల మృతిచెందారు. ఆదివారం నల్ల వంశీధర్‌రెడ్డి కుటుంబాన్ని కరీంనగర్ సుడా చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, దేవ సతీష్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతి, మన్మధరెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకుడు యాదగిరి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్, గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నలగొండ తిరుపతి, దాసర్ రాజ్‌కుమార్, దాసర్ శీను, సంపత్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

## జర్నలిస్టులు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక కంటి వెలుగు క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులతో కలిసి జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజక వర్గ జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యుల కోసం జనవరి 30, 31 వరకు రెండు రోజుల పాటు ప్రత్యేకంగా కంటి వెలుగు క్యాంప్‌ను స్థానిక ఎంపిడిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంటి వెలుగు క్యాంప్‌లో జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులందరికీ కంటి పరీక్షలతోపాటు, బిపి, షుగర్ టెస్ట్‌లు చేయనున్నట్లు, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నేడు సీఎస్ సమక్షంలో సింగరేణి డైరెక్టర్ల ఎంపికకు ఇంటర్వ్యూ

- నూతన డైరెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించనున్న ఎన్‌వికె,జివిఆర్‌లు..?








రామగిరి, జనవరి29, ప్రభాతవార్త: దేశ దేశాలకు వెలుగులనిస్తున్న అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థగా విరాజిల్లుతున్న సంస్థ సింగరేణి ఈసంస్థలో రేపటితో ఖాళీకానున్న రెండు డైరెక్టర్ల పోస్టులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి నేతృత్వంలో సింగరేణి సీఎండీ, కోల్‌ఇండియాలోని బొగ్గు శాఖలోని సెక్రటరీల కమిటీ సమక్షంలో 10మంది సీనియర్ జీయంలకు ఇంటర్వ్యూ నిర్వహించి ఇందుల్లోంచి ఇద్దరు జీయంలను ఎంపిక చేయనున్నారు, అదే విధంగా సంస్థలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధిలో క్రమశిక్షణతో పనిచేస్తున్న ఇద్దరు జీయంలు గుర్తించి డైరెక్టర్ ఆపరేషన్‌గా ఏఎల్‌పి జీయం ఎన్‌వికె..? అదే విధంగా డైరెక్టర్ పిపిగా మణుగూరు జీయం జీవిఆర్...? ఎంపికకై కొనసాగనున్నారని విశ్వసనీయ సమాచారం.

# టిజిఎల్‌బికెఎస్-ఐఎఫ్‌టియు రాష్ట్ర 11వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



గోదావరిఖని, ప్రభాతవార్త: గోదావరిఖనిలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో ఆదివారం తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్‌టియు) 11వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.క్రిష్ణ మాట్లాడుతూ సింగరేణి గని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, హక్కుల పరిరక్షణ కోసం గత 40 సంవత్సరాలుగా కార్మికులను చైతన్య పరుస్తూ, సంఘటితం చేస్తూ సమరశీల పోరాటాలు నిర్వహించి నేటికి విప్లవ కార్మిక సంఘంగా నిలబడ కలిగిందని, అనేక ఆటు పోట్లు ఎదుర్కొంటూ సంఘ నిర్మాణాన్ని పటిష్ఠవంతం చేసుకోవడానికి ఫిబ్రవరి 4న టిజిఎల్‌బికెఎస్ రాష్ట్ర 11వ మహాసభలను గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరుపుకోబోతుందని, దేశంలో కార్మిక వర్గంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించుకోవడం కోసం ఈ మహాసభలు తోడ్పడుతాయని, సింగరేణి కార్మికుల సమస్యలపై అనేక నిర్ణయాలు తీసుకొని ఈ మహాసభ ముందుకు పోతుందని, ఈ మహాసభ విజయవంతంకై ఆర్థికంగా కార్మికులు విరాళాలు ఇచ్చి మహాసభలకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఈ.నరేష్, ఎం.కొమురయ్య, ఎండి.యూసుఫ్, ఎన్‌సి.బాబు, పి.మొండన్న, చింతల శేఖర్, ఐ.సాంబయ్య, ఎన్.రాజన్న, సిహెచ్.అబేద్నేగో, బి.రమేష్, ఎన్.మల్లేశం, రాంకీ, శివ కుమార్, శ్రీకాంత్, జనగామ రాజన్న, కాజిపేట ధర్మేందర్, రవితేజ, లక్ష్మణ్ తదితరులున్నారు.

# ఎమ్మెల్యే రమేశ్‌బాబును కలిసి కృతజ్ఞతలు తెలిపిన మండల బిఆర్‌ఎస్ నాయకులు



చందుర్తి, ప్రభాతవార్త : స్వరాష్ట్రంలో గౌరవ శాసన సభ్యులు డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో చందుర్తి మండలం సర్వతోముఖాభివృద్ధివైపు అడుగులు వేస్తోందని బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య అన్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో దేవునితండా, కొత్తపేట, అనంతపల్లె, లింగంపేట, నర్సింగాపూర్, రామన్నపేట గ్రామాలకు నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి ఒక్కొక్కటి 20 లక్షల చొప్పున మొత్తం కోటి 20 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం రమేష్‌బాబును కలిసి ఘనంగా సన్మానించారు. పార్టీ మండలశాఖ తరపున ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సెస్ ఎన్నికల్లో శ్రేణులంతా కలిసికట్టుగా పనిచేశారని దీంతో మండల ప్రజాప్రతినిధులపై, పార్టీతో పాటు నాయకత్వంపై మరింత విశ్వాసం కలిగిందని ప్రతిఒక్కరిని అభినందించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల మన్ననలు పొందేందుకు ప్రతి ఒక్కరూ కృతనిశ్చయంతో పనిచేయాలని, భవిష్యత్తులో సైతం ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తే పార్టీ ప్రతిష్ఠత రెట్టింపవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, మాజీ సెస్ డైరెక్టర్ దప్పుల అశోక్, ఈర్లపల్లి రాజు, సర్పంచులు గట్టు లక్ష్మినారాయణ, చిలుక అంజిబాబు, లింగంపల్లి సత్తయ్య, లింగంపల్లి కరుణాకర్, దుమ్మ ఆనంద్, మ్యాకల పర్శరాములు, రాపెల్లి గంగాధర్, న్యాత విజయ జార్జి, అంభిరి కల్పన నరేష్, అట్టెపల్లి భూమయ్య, పిట్టల లాస్య ప్రసాద్, ఎంపిటిసిలు పెగ్గర్ల రమేష్‌రావు, దారం కావ్యశ్రీ బాల్‌రెడినడ, మాదాసు కవిత ప్రసాద్, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, ఉపసర్పంచ్ అడ్డగట్ల నందం, పోతరాజు నగేష్, తిరుజాని, మారుపాక మధు, అనంతుల మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం కృషి

- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి,ప్రభాతవార్త : రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తుందని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.



ధర్మపురి మండలం రాజారాం గ్రామంలో రూ.49 లక్షల వ్యయంతో మరమ్మతులు చేసిన ఎత్తిపోతల పథకాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం పునఃప్రారంభించారు. కొన్ని నెలల క్రితం తీవ్ర వర్షాల వల్ల ఏర్పడిన గోదావరి వరదలతో ఎత్తిపోతల పథకం పాడైపోయింది. కాగా ప్రభుత్వం ద్వారా రూ.49 లక్షలు మంజూరు కాగా మరమ్మతులు చేశారు. పనులు పూర్తికావడంతో దానిని మంత్రి పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక వ్యవసాయ సాగుభూమి అధికంగా పెరిగిందని, రైతులు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం దమ్మన్నపేట గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు నేరెళ్ల రాములు కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా మంత్రి ఆయనను పరామర్శించి రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ అయ్యోరి రాజేష్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సొల్లు భీమయ్య, టిఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



చందుర్తి, ప్రభాతవార్త: చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీరేణుక ఎల్లమ్మ సిద్దోగం కార్యక్రమంలో భాగంగా ఆదివారం పోచమ్మ బోనాల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే సిద్దోగం కార్యక్రమంలో భాగంగా అమ్మవారిని గడపావనంతో డప్పు చప్పుళ్లతో ఊరేగించి పోచమ్మ తల్లికి ఇంటికొక బోనాన్ని సమర్పించారు. సిద్దోగం కార్యక్రమంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉదయం గ్రామ పోచమ్మ తల్లికి, రాత్రి తల్లు పోచమ్మ తల్లికి గౌడ సంఘం మహిళలు బోనాలు సమర్పించారు. అలాగే ఎస్సీ సామాజిక సంఘం వారు ఇంటికొక బోనాన్ని పోచమ్మతల్లికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కొండ లక్ష్మణ్‌గౌడ్, కాసారపు గంగాధర్‌గౌడ్, బుర్ర వెంకట్‌గౌడ్, రవీందర్‌గౌడ్, రామస్వామిగౌడ్, శంకర్‌గౌడ్, పల్లి మల్లేశం, తాళ్లపల్లి కాశీనాథం, కొండ సత్తయ్య, కాసారపు రాములు, గౌతమ్, శ్రావణ్, పల్లి రాజు, ప్రశాంత్, పల్లి రాములు, బొడిగె కాశీనాథం, విశ్వతి ఎల్లయ్య, కొండ రాములు, కాసారపు లక్ష్మీరాజం, బుర్ర శ్రీనివాస్‌గౌడ్ పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. అనంతరం పోచమ్మ తల్లికి సాంప్రదాయ మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ఓసీల కార్పొరేషన్లు తక్షణం ఏర్పాటు చేయాలి

- ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు
- హుజురాబాద్‌కు 31న వస్తున్న మంత్రి కేటీఆర్‌కు ఓసీ సంఘాల జేఏసీ బహిరంగ లేఖ



మానకొండూర్, ప్రభాతవార్త : బీఆర్ఎస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు, హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలకు అనుగుణంగా రెడ్డి, వైశ్య కులాల్లోని పేదల సంక్షేమం కోసం ఇతర ఓసీ సామాజిక వర్గాల పేదల అభ్యున్నతి కొరకు ప్రత్యేక కార్పొరేషన్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు రైతు నాయకుడు పోలాడి రామారావు డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీల మేరకు రెడ్డి వైశ్య కార్పొషన్ల ఏర్పాటుతో పాటు ఓసీ సామాజిక వర్గీయుల పేదల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31న కరీంనగర్ జిల్లా, హుజురాబాద్ నియోజకవర్గ పర్యటనకు వస్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర పురపాలక, ఐటీ మంత్రి కేటీఆర్‌కు ఓసీ సంఘాల జేఏసీ తరపున రాసిన బహిరంగ లేఖ ప్రతులను ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు రైతు సంఘాల నాయకుడు పోలాడి రామారావు ఆదివారం మండల కేంద్రంలో పాత్రికేయులకు అందజేసి ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రణాళిక, ఇటీవల హుజురాబాద్ ఉప ఎన్నికల సందర్భంలోను రాష్ట్రంలోని రెడ్డి, వైశ్య కులాలతో పాటు ఇతర సామాజిక వర్గాల పేదల అభ్యున్నతి కోసం కోసం ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నేటివరకు నెరవేర్చలేదన్నారు. ఓసీల్లోని ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు విదేశాల్లో విద్యనభ్యసించేందుకు వీలుగా 25లక్షల రూపాయలను ఆర్థిక సాయం అందించాలని, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు ప్రతి జిల్లా కేంద్రంలో గురుకుల కళాశాల ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అన్ని విభాగాల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కుచట్టానికి వ్యతిరేకంగా లోపభూయిష్టంగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగ అర్హత టెట్ పరీక్షా విధానాన్ని ప్రక్షాళన చేసి అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని, కేంద్రం నిర్వహిస్తున్న సెంట్రల్ టెట్ పరీక్షను మాతృభాషలో నిర్వహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. రైతులకు కల్పిస్తున్న 5లక్షల రూపాయల రైతు భీమా వయో పరిమితిని 59సంవత్సరాల నుండి 69సంవత్సరాలకు పెంచాలని, రాష్ట్రంలోని రైతాంగాన్ని ఆదుకునేందుకు వీలుగా 50సంవత్సరాలు నిండిన అన్నివర్గాల రైతులకు నెలకు 5వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, సన్న, చిన్నకారు రైతుల వ్యవసాయాన్ని ఉపాధిహామీతో అనుసంధానించాలని కోరారు. పంటల ఫసల్ భీమా పథకాన్ని గ్రామాన్ని యూనిట్‌గా పరిగణించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఓసీ సంఘాల ఐకాస ఆధ్వర్యంలో పులువురు రాష్ట్ర మంత్రులకు అనేక మార్లు విన్నవించినా ఫలితంలేదని ఇప్పటికైనా ఇచ్చిన హామీలను పాలకులు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చేవరకు ప్రభుత్వంపై పోరాటం కొనసాగుతుందని ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు స్పష్టం చేశారు. ఓసీ ఐకాస జాతీయ సలహాదారు పెండ్యాల కేశవరెడ్డి, రెడ్డి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపు జయపాల్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెన్నమనేని పురుషోత్తమరావు, చందుపట్ల నర్సింహారెడ్డి, తాటిపల్లి రాజన్న, రాష్ట్ర రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గూడూరి స్వామిరెడ్డి పాల్గొన్నారు.

# శ్రీ మల్లిఖార్జున స్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎంపిపి, చైర్మన్

- జనవరి 31న బహిరంగ వేలం పాటలు - చైర్మన్ మేకల మల్లేశం యాదవ్



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలో పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఎంపిపి కునారపు రేణుకాదేవి, ఆలయ కమిటి చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ఈవో సదయ్య, నాయకులు, ధర్మకర్తలు బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో చైర్మన్ మేకల మల్లేశం యాదవ్ మాట్లాడుతూ.... 9 రకాల లైసెన్స్ హక్కు టెండర్ కం బహిరంగ వేలంలు టెంకాయలు, కిరాణం పూజ సామాగ్రి, ప్యాలాలు, పుట్నాలు, వంట చెరకు, వాహనాల పార్కింగ్, కూల్ డ్రింక్స్, పూల దండలు, టెంకాయ ముక్కలు ప్రోగు చేసుకును హక్కు, తల్లి ఆరాధన వేలంలు 31.01.23 మంగళవారం దేవాలయంలో నిర్వహించబడుతుంది. కావున ఆసక్తి ఉన్నవారు ఉదయం 11 గంటలకు వరకు రాగలరని అన్నారు. అలాగే ఫిబ్రవరి 9వ తేదిన దేవాలయంలో వీరభద్ర స్వామి దేవాలయం బంగారు పోచమ్మ, మదనం పోచమ్మ, కోనేరులను ప్రారంభించే కార్యక్రమాలకు తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి మండలాల ప్రాంతాల నుండి ప్రజలు అధికంగా పాల్గొని ఈ పుణ్య కార్యాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకాదేవి, ఆలయ ఈవో సదయ్య, పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, ఆకుల మహేందర్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, ధర్మకర్తలు ఆరెల్లి మొండయ్య, యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, కనికిరెడ్డి సతీష్, కర్రె కుమారస్వామి, చింతం వెంకటస్వామి, బత్తుల రమేష్, మూడెత్తుల శ్రీనివాస్, ఆలయ పూజారి వీరభద్రయ్య, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, ఉప సర్పంచ్ కీర్తన కుమార్, నాయకులు రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సంక్రాంతి జాతీయ పురస్కారం అందుకున్న ఒగ్గు డోలు కళాకారులు ఎగ్గెటి శ్రీనివాస్, శ్రీధర్





**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన ఒగ్గుడోలు కళాకారులు ఎగ్గెటి శ్రీనివాస్, ఎగ్గెటి శ్రీధర్, టేకుర్తి గ్రామానికి చెందిన ముద్రబోయిన రాములు కన్నతల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండమీది రాజన్ బాబు చేతుల మీదుగా ఆదివారం వరంగల్‌లో జరిగిన కార్యక్రమంలో సీల్డ్, ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. అవార్డు గ్రహీతలను కన్నతల్లి ఫౌండేషన్ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న ఎగ్గెటి శ్రీనివాస్, శ్రీధర్ మాట్లాడుతూ.... గ్రామీణ కళాకారులను గుర్తించి ప్రోత్సహించిన కన్నతల్లి ఫౌండేషన్ నిర్వాహకులు ఈ సందర్భంగా గ్రామీణ కళాకారులు కృతజ్ఞతలు తెలిపారు. మడిపల్లి గ్రామానికి చెందిన ఎగ్గెటి శ్రీనివాస్, ఎగ్గెటి శ్రీధర్‌లు సంక్రాంతి జాతీయ పురస్కారానికి ఎంపిక కావడం పట్ల గ్రామస్థులు, బంధుమిత్రులు ఆనందం వ్యక్తం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కన్నతల్లి ఫౌండేషన్ అధ్యక్షులు కొండమీది రాజన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ హరిత ట్రిబునల్ ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలి

- టిపిసిసి రాష్ట్ర కోఆర్డినేటర్ శశిభూషణ్‌కాచే



**మంథని - ప్రభాతవార్త:** మానేరు నదిలో ఇసుక క్వారీల నిర్వాహణపైన జాతీయ హరిత ట్రిబునల్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్‌పార్టీ కిసాన్‌సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ శశిభూషణ్‌కాచే డిమాండ్ చేశారు. ఆదివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దపల్లి జిల్లాలోని మానేరు నది పరివాహిక ప్రాంతాల్లో చట్టవ్యతిరేకంగా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక క్వారీలు కొనసాగుతున్నాయని ఆయన ఆరోపించారు. దీనిపైన కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి పోరాటం చేస్తుందని దీనిలో భాగంగానే పెద్దపలి ్లకి చెందిన సురేశ్‌రెడ్డి జాతీయ హరిత ట్రిబునల్ చెనై ్న బెంచ్‌కు వేసిన వాజ్యంపైన మధ్యంతర ఉత్తర్వులు జారీఅయ్యాయని ఆయన తెలిపారు. మానేరుపరివాహన ప్రాంతంలో ఏలాంటి పర్యావరణ అనుమతలు లేకుండానే ఇసుక తవ్వకాలు చేస్తున్నారని ఇదిపూర్తిగా ప్రభుత్వ కనుసన్నల్లో జరుగుతుందని ఆయన ఆరోపించారు. హరిత ట్రిబునల్‌కు ప్రభుత్వం అనుమతులు చూపించలేదని పర్యవరణ అనుమతులు వచ్చే వరకు ఇసుక తవ్వకాలను నిలిపివేస్తున్నామని స్టాక్ పాయింట్లలోని ఇసుకను ప్రభుత్వ అవసరాలకు ఉపయోగిస్తామని టిఎస్‌డిసిఎల్ ప్రకటన ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎంత నిర్మాణ పనులు జరుగుతున్నాయి ఆ పనులకు ఎన్నిక్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం ఉందో వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మానేరు నదిలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని ఈ విషయంపైన కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కాం గ్రెస్‌పార్టీ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, మద్దెల రాజయ్య, మంథని సురేశ్, రాంరాజశేఖర్, మంథని సురేశ్, బూడిద శంకర్ పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొడుకు రిసెప్షన్‌కు హాజరైన ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే



**ఎలిగేడు,ప్రభాతవార్త :** పెద్దపల్లి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణిక రాజనరసయ్య కుమారుడు మండిగ ప్రవీణ్ కుమార్ రీచాల వివాహ రిసెప్షన్ కు ఆదివారం మయూర ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్‌రావు,పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాడు. ఎలిగేడు ఎంపీపీ స్రవంతి మోహన్‌రావు, ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ గోపి విజయభాస్కర్‌రెడ్డి,సర్పంచులు బూర్ల సింధుజ, మాడ కొండారెడ్డి,ఐలయ్యయాదవ్, విజయేందర్ రెడ్డి, కె.వెంకటేశ్వరరావు, గొల్లేకావేరి భూమేష్, ఎల్వవ్వ, కేడీసీసీ మాజీ డైరెక్టర్ కొక్కిరాల మహేశ్వరరావు, చక్రధర్‌రావు, కొమురయ్య, ఎండి ఖలీల్,ప్రసాద్‌రావు, సుధాకర్‌రావు, మాజీ జెడ్పీటీసీ పర్శారాములు గౌడ్, లక్ష్మణ్‌లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# అంగన్‌వాడీ టీచర్స్, మిని హేల్పర్స్ ఏఐటీయుసి ధర్నాను జయప్రదం చేయండి



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** మెట్‌పల్లి పట్టణంలోని కీర్తి ఫంక్షన్ హాల్‌లో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్, ఆయాలు సమావేశమై సమ గ్ర శిశు అభివృద్ధి సేవల పథకం(ఐసిడిఎస్) పథకం జాతీయ స్థాయిలో గురి ్తంపు పొందడంలో అంగన్‌వాడీల పాత్ర కీలకమైనదని అందువలన ఐసిడిఎస్‌ను శాశ్వత సేవగా మార్చి మా యొక్క డిమాండ్లను పరిష్కరించి అంగన్‌వాడీ టీచర్లను, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 6న హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో ఉదయం 10గం.లకు చేపట్టనున్న ధర్నాకు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు వేలాది మందిగా తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.సాయిశ్వరి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్స్‌లను, మిని టీచర్స్‌ను, హెల్పర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని, ప్రావిడెంట్ ఫండ్ చట్టాన్ని అమలు చేయాలని, ఐసిడిఎస్‌లో ఖాళీ పోస్టులను అర్హులైన అంగన్‌వాడీ టీచర్లచే భర్తీ చేయాలని, ప్రతి సంవత్సరం సూపర్‌వైజర్ పరీక్షలు నిర్వహించాలని, అంగన్‌వాడీ టీచర్స్‌కు, హెల్పర్స్‌కు టిఎ, డిఎ బకాయిలు చెల్లించాలని, ప్రతి నెల సెంటర్ అద్దెలు వేతనాలతో పాటు చెల్లించాలని, ఆరోగ్య లక్ష్మి బిల్లులు, గ్యాస్‌బిల్లులు ప్రతినెల చెల్లించాలని ప్రభుత్వమే గ్యాస్ అంగన్‌వాడీ కేంద్రానికి సరఫరా చేయాలని, రిటర్మెంట్ బెనిఫెట్ టీచర్‌కు రూ.10క్షలు, ఆయాకు రూ.5లక్షలకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అంతరాయం కలగకుండా పోషకాహారం అందించాలని, అంగన్‌వాడీలకు వితంతు, వృద్ధప్య పెన్షన్, కళ్యాణలక్ష్మి వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ఎండి ఉస్మాన్, అంగన్‌వాడీ టీచర్స్ సంధ్మ, లక్ష్మి, సుమ, పద్మ, సునీత, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి పనులకు రూ.2.60 కోట్లు

**పెగడపల్లి- ప్రభాతవార్త :** నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం ఎస్‌డిపి నిధుల నుండి రూ. 2.60 కోట్లు మంజూరైనట్లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. నియోజకవర్గంలో 217 గ్రామ పంచాయతీలో సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు, అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనట్లు తెలిపారు.

# బహుజన రాజ్యాధికార యాత్రను విజయవంతం చేయాలి

**పెగడపల్లి- ప్రభాతవార్త :** బహుజన రాజ్యాధికార యాత్రను పెగడపల్లి మండలంలో విజయవంతం చేయాలని బిఎస్పీ మండల అధ్యక్షులు నక్క గంగాధర్ పిలుపునిచ్చారు. మండంలోని బతికపల్లి గ్రామంలో ఆధివారం గ్రామ మహిళకమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నక్క గంగాధర్, మండల మహిళ విభాగం అధ్యక్షురాలు ముంజ లీల మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలో ఫిబ్రవరి 5వ తేది నుండి ప్రారంభమయ్యే బహుజన రాజ్యాధికార యాత్రను విజయవంతం చేయాలని కోరారు. యాత్రలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నియోజకవర్గంలో ప్రతి మండలంలో 10 గ్రామాలలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పాద యాత్ర చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దీకొండ అజేయ్ కుమార్, జిల్లా నాయకులు కొత్తూరి శంకర్, నాయకులు షేక్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.



# బాపునగర్ గ్రామ మాజీ కారోబార్ మృతి

**చెన్నారావుపేట, జనవరి 29, ప్రభాతవార్త**

అనారోగ్యంతో మాజీ కారోబార్ మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని బాపునగర్ గ్రామంలో ఆదివారం నెలకొంది. గ్రామానికి చెందిన అజ్మీర హూమ్లా(57) అనే వ్యక్తి గ్రామంలో సుమారు 20 సంవత్సరాలకు పైగా కారోబార్‌గా పనిచేశాడని స్థానికులు పేర్కొన్నారు. కాగా హూమ్లా కొద్ది రోజుల క్రితం అనారోగ్యానికి గురయ్యాడన్నారు. దీంతో ఆరోగ్యం విషమించి మృతిచెందాడన్నారు. మృతుడి భార్య, కుమారులు గతంలోనే చనిపోవడంతో అతని మనువడు తాతకు తల కొరివి పెట్టి అంత్యక్రియలు పూర్తి చేశారు.

**నాయకుల పరామర్శ..**

కాగా విషయం తెలుసుకున్న ఎంపిపి బాదావత్ విజేందర్, మాజీ ఎంపిపి జక్క అశోక్, మండల నాయకులు భూక్య లింగం నాయక్, గ్రామ సర్పంచ్ మంగమ్మ మేగ్య నాయక్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు డప్పు వీరన్న తదితరులు మాజీ కారోబార్ మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# మోగిపురుగు నివారణకు చర్యలు తీసుకోవాలి



**బచ్చన్నపేట, జనవరి29 ప్రభాతవార్త :**

మోగిపురుగు నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతుసంఘం మండల నాయకులు కొత్తపల్లి బాలనర్సయ్య, బోయిన శ్రీనివాస్ అన్నారు. ఎన్నో ఇబ్బందులకు ఓరి ఈసారి పంటలు వేసుకున్న రైతులకు మోగిపురుగు తగలడంతో రైతులు నష్టపోతున్న పరిస్థితులు ఉన్నాయని, ఏ మందు పిచికారి చేస్తే ఈ మోగిపురుగు నివారణ జరుగుతుందో తెలియక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే వ్యవసాయాధికారులు పంట పొలాలను పరిశీలించి ఏమందులువాడాలో సలహాలు, సూచనలు ఇచ్చి రైతులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని వారు వ్యవసాయాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం చిన్నరామన్‌చర్ల నరగామంలో మోగిపురుగు సోకిన పంట పొలాలను పరిశీలించారు. వెంటనే అధికారులు స్పందించి రైతులను ఆదుకోవాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో బుర్రి సుధాకర్, రామగల అశోక్, రైతుమల్ల సిద్దులు, కంత్రి ఐలయ్య, గుడికందుల నాగరాజు, గుండా సిద్దులు, నిమ్మకరుణాకర్, అన్నబోయిన రాజు పాల్గొన్నారు.

# సదరం శిబిరాల షెడ్యూల్ విడుదల

**త్రిపురారం, జనవరి 29 ప్రభాతవార్త**

వికలాంగులు మీసేవా ద్వారా సదరం శిబిరాలకు హాజరయ్యే స్లాట్ బుకింగ్ షెడ్యూల్‌ను జిల్లా కలెక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ విడుదల చేసినట్లు ఎంపిడిఓ అలివేలుమంగమ్మ తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ నల్లగొండ జిల్లా అసుపత్రిలో సదరం కార్యాలయం వద్ద నిర్వహించే వైకల్య, వైద్య నిర్ధారణ పరీక్షలకు హాజరయ్యే వారు వచ్చే నెలలో ఈ క్రిందచూబడిన తేదీల్లో వైద్య పరీక్షలకు హాజరుకావాలన్నారు. శారీరవైకల్యం ధృవపత్రం కొరకు ప్రతి మంగ, గురువారాలో ల్ల(2ఫిబ్రవరి7,9,14,16,21,23,28) తేదీల్లో, బుద్ధిమాంధ్యం, మానసిక రుగ్మత గల వారు మొదటి బుధవారం(1.2.2023), కంటి రుగ్మత 2వ బుధవారం(8.2.2023),వినికిడి లోపం గల వారు 3వ బుధవారం (15.02.2023) ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు మీసేవా స్లాట్‌బుకింగ్ రశీదులో

# ప్రమాద భీమా అమలు పట్ల హర్షం

**త్రిపురారం, జనవరి 29 ప్రభాతవార్త**

గ్రామపంచాయతీలో ల్ల మల్టీపర్పస్ వర్కర్లుగా పనిచేస్తున్న అర్హులైన వారందరికి ప్రమాదభీమా వర్తింప చేసేందుకు జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి సర్క్యులర్ జారీ చేయడం పట్ల జిల్లా గ్రామపంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పోలే సాంబయ్య హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానికంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మినారాయణతో కలిసి అయన మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు ప్రమాదభీమా వర్తింప చేసేందుకు గ్రామపంచాయతీలు తీర్మాణాలు చేసి పంచాయతీల్లోని ఏ నిధుల నుండైనా భీమా ప్రీమియం వచ్చేనెల 15లోగా చెల్లించడంతో పాటు వాటిని ప్రీమియం ప్రతి ఏడాది క్రమం తప్పకుండా రెన్యూవల్ చేయాలన్నారు. వారి వెంట

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**దుగ్గొండి, జనవరి 29, ప్రభాతవార్త**

ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్ల క్రింద కలుసుకున్న వేళ మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో 1988-89 పదో తరగతి బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ముందుగా చదువు చెప్పిన ఉపాధ్యాయులకు శాలువాలతో మెమోంటోలతో ఘనంగా సన్మానం చేశారు. 75మంది పూర్వ విద్యార్థులు ముందుగా ఒకరినొకరు పలకరించుకొని అలీంగనం చేసుకున్నారు. చదువులు నేర్చుకున్న తరగతి గదులను తిరిగి ఒక్కసారి గతంలో జరిగిన వాటిని నెమరు వేసుకున్నారు. 33 సంవత్సరాల తర్వాత కలుసుకున్నందుకు ఎంతో సంతోషంగా, ఆప్యాయంగా పలకరించుకున్నారు. గతంలో జరిగిన వాటిని ఒక్కసారి నెమరు వేసుకున్నారు. 75మంది విద్యార్థులు వివిధ స్థాయిల్లో స్థిరపడ్డారు. ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు



నర్సింహారెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకటరాజ్యం, విద్యార్థులు సింగతి రాజన్న, నల్ల రవి, అనంతరెడ్డి, మోడెం మల్లేషం, చారి, సుధాకర్, కందికొండ కృష్ణమూర్తి, బాసాని సుధాకర్, వసంతరావు, పాలకుర్తి రామన్న లక్ష్మణ్, కోటగిరి రవి, గుండ్లపల్లి బిక్షపతి, కడివెండి సుదర్శనచారి, ఎండి.సలీమ్, పొన్నోజు వెంకటేశ్వర్లు, మేక భాస్కర్, కుమ్మరికుంట సాంబయ్య, రమ, నీరజ, యమున, కళ్యాని, నగేష్, వీరారెడ్డి, అనంతరెడ్డి, వెంకటలక్ష్మి, నాగేశ్వర్‌రావు, శ్యామ్‌సుందర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# జోనల్ స్థాయి కబడ్డీ క్రీడాకారులు ఎంపిక



**చెన్నారావుపేట, జనవరి 29, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో జోనల్‌స్థాయి కబడ్డీ క్రీడాకారుల ఎంపిక ఆదివారం చేపట్టారు. చెన్నారావుపేట ఖానాపురం నెక్కొండ మండలాల కబడ్డీ క్రీడాకారుల ఎంపిక స్థానిక జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో జోనల్ అసోసియేషన్ అధ్యక్షుడు కంది కృష్ణచైతన్య రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మీస అరవింద్ క్రీడాకారులకు తగు సలహాలు సూచనలు అందించారు. అనంతరం కబడ్డీ జోనల్ టీమ్‌ను ఎంపిక చేసినట్లు వారు ప్రకటించారు. ఎంపికైన వారిలో యువరాజు, ప్రకాష్, అజయ్, రాబర్స్, ప్రవీణ్‌కుమార్, విష్ణువర్ధన్, శివప్రసాద్, గణేష్, వంశీ, శివలు ఉన్నారు. ఈ ఎంపిక కార్యక్రమాన్ని జడ్పికోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం సోనల్ అధ్యక్షుడు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులంగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుకోవాలని అలాంటి క్రీడాకారులకు తనవంతు సహాయం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు కందుల స్వామి ఖానాపురం మండల కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి గాదెపాక బాబు, నాయకులు, కంది రవిచైతన్య, ననుమాస సాయి, అశోక్‌రెడ్డి, జంగిలి కిరణ్, రాజు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య అవకాశాలపై అవగాహన కలిగియుండాలి

**మిర్యాలగూడ క్రైం, జనవరి 29 ప్రభాతవార్త**

భవిష్యత్ తరాలకు విద్య అవకాశాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎందైనా ఉందని వ్యాలీ ఓకే కళాశాల మేనేజింగ్ డైరెక్టర్‌లు జగన్మోహన్‌రావు, నేతి వంశీధర్‌లు పేర్కొన్నారు. అదివారం పట్టణంలోని విఘ్నేశ్వర ఎస్టేట్‌లో ఏర్పాటు చేసిన సేమినార్‌లో వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలంటే తల్లిదండ్రులకు సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. జేఈఈ, నీట్, ఐఐటి, శాట్ సీటు దక్కించుకునే స్థాయిలో విద్యార్థులను తీర్చిదిద్దాలని, భావితరాలకు అదర్శంగా నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో అకాడామిక్ వైస్ ప్రిన్సిపాల్ వినోద్, పిసికె ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి: మరొకరికి గాయాలు

**మిర్యాలగూడ క్రైం, జనవరి 29 ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన అదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరు జిల్లాకు చెందిన నూర్‌భాషాకమలహాన్ అతని భార్యతో అమెరికా నుండి స్వదేశానికి వస్తూ హైద్రాబాద్ నుండి గుంటూరుకు కారులో వెళుతుండగా నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ శివారులో ట్రాఫిక్ పోల్‌ను ఢీకొని కారు బోల్తా పడడంతో కమలహాసన్(36) అక్కడికక్కడే మృతి చెందగా అతని భార్యకు గాయాలయ్యాయి. మృతుని తండ్రి నూర్‌పాషాజానిమియా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ నర్సింహులు తెలిపారు.

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

**-సీపీఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్‌రెడ్డి**



వేములపల్లి, జనవరి 29 ప్రభాతవార్త: వేములవల్లి మండలంలో యథేచ్ఛగా కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణాను అరికట్టి ఆన్‌లైన్ విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల గృహ నిర్మాణానికి, ప్రభుత్వ పథకాలైన రహదారులు, బిల్డింగులు నిర్మించడం కోసం ఇసుక ప్రధాన అవసరం కావడంతో ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వానికి రాబడి వచ్చే విధంగా ఇసుక ఎక్కువ మొత్తంలో ఉన్నటు వంటి వేములపల్లి మిర్యాలగూడ మండలాలలోని మూసి పాలేరు వాగు పరివాహక ప్రాంతాల్లో ఇసుక రీచ్లను ఏర్పాటు చేసి ఇసుక అవసరం ఉన్నటు వంటి వారు చలాన్ ద్వారా డబ్బులు చెల్లిస్తే నేరుగా లబ్ధిదారుని ఇంటికి చేర్చడం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ విధానంతో స్థానిక గ్రామపంచాయతీలతో పాటు ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉన్నప్పటికి ప్రభుత్వ నిబంధనలు బేఖాతారు చేసి స్థానిక ఇసుక మాఫీయా చెల్లించే కాసులకు దాసోహమై అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపాల్సిన అధికారులే అండగా ఉండడం గమనార్హమన్నారు. కొంతమంది ఇసుక బకాసురులు రాజకీయ నాయకులు సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం కాసులకు కక్కుర్తి పడి ప్రభుత్వ పరంగా వచ్చేటటు వంటి ఇసుక సరఫరాను వారానికి 15 రోజులకు ఒక్కరోజు అనుమతిస్తూ మిగతా రోజులలో అక్రమ ఇసుక మాఫీయాతో పెద్ద మొత్తంలో మాముళ్ల మాట్లాడుకుని రేయి పగలు తేడా లేకుండా అధికార యంత్రాంగం కనుసనల్లో వందలాది ట్రాక్టర్ల ఇసుకను తరలించి లక్షలాది రూపాయలను ప్రభుత ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇంత జరుగుతున్నా ఇసుక మాఫీయా వెనక అధికారుల అండదండలు ఏ విధంగా ఉన్నాయనేది స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఇసుకను అక్రమంగా తరలించే ట్రాక్టర్ వెళ్లే గ్రామాలలో విపరీతమైన శబ్దానికి నిద్రపోయే పరిస్థితులు లేక ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి ఉన్నదన్నారు. ఎవరైనా ఇసుక మాఫీయా చేస్తున్న అక్రమ రవాణాపై ప్రశ్నిస్తే పోలీసులు హడావిడిగా దాడులు చేసి నామమాత్రంగా రెండు మూడు ట్రాక్టర్ల మీద కేసులు నమోదు చేసి వాటిని విడిపించాలనే పేరుతో పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారుతున్నాయన్నారు. అది కూడా అవినీతి అధికారులకే లాభం చేకూర్చుతుందన్నారు. ఇసుకను అక్రమంగా తరలిస్తున్న సమాచారం సంబంధిత అధికారులు తెలియజేసినట్లయితే క్షణాల్లో ఇసుక మాఫీయా చేరవేసి ఫిర్యాదు చేసిన వ్యక్తుల పేర్లను చేరవేసి భౌతిక దాడులు చేస్తామని బెదిరింపులకు గురిచేయడం జరుగుతుందన్నారు. దీనికంతటికి కారణమైన ఇసుక అక్రమ రవాణాను అరికట్టి ఇసుక మాఫీయాకు సహకరించే సంబంధిత అధికార యంత్రాంగంపై తగిన చర్యలు తీసుకొని ఆన్‌లైన్‌ను సక్రమంగా అమలు చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడాలని జిల్లా యంత్రాంగాన్ని ఈ ప్రాంతం ప్రజల తరపున సీపీఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్సీ కోటిరెడ్డి



మిర్యాలగూడ రూరల్, జనవరి 29 ప్రభాతవార్త బీసి ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి అన్నారు. ఆదివారం బీసి ఉద్యోగుల ఆధ్వర్యంలో రూపొందించిన 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలు శాసనమండలిలో ప్రస్తావిస్తానన్నారు. బిసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ మాట్లాడుతూ బిసి ఉద్యోగులకు పదోన్నతులల్లో రిజర్వేషను కల్పించాలన్నారు. ఉద్యోగులకు తక్షణమే పిఆర్‌సి కమిటీ ఏర్పాటు ఎన్నికలకు ముందే ప్రకటించాలన్నారు. పాత పెన్షన్ విధానంపై సత్వరమే నిర్ణయం తీసుకోవాలన్నారు. ఇతర రాష్ట్రాల్లో నూతన పెన్షన్ రద్దు చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా సైదులుముదిరాజ్, మాలోతు దశరథనాయక్, శ్రీనివాసాచారి, నాగవెల్లి ఉపేందర్, శ్రీనివాస్ యాదవ్, రాపోలు భాస్కర్, డాక్టర్ సత్యనారాయణ,


## విద్య అవకాశాలపై అవగాహన కలిగియుండాలి



మిర్యాలగూడ క్రైం, జనవరి 29 ప్రభాతవార్త భవిష్యత్ తరాలకు విద్య అవకాశాలపై అవగాహన కలిగియుండాలి అని అవసరం ఎంతైనా ఉందని వ్యాలీ ఓక్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్లు జగన్మోహన్‌రావు, నేతి వంశీధర్‌లు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని విఫోన్ ఫర్ ఎస్సెట్‌లో ఏర్పాటు చేసిన సెమినార్‌లో వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలంటే తల్లిదండ్రులకు సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. జేఈఈ, నీట్, ఐఐటి, శాట్ సీటు దక్కించుకునే స్థాయిలో విద్యార్థులను తీర్చిదిద్దాలని, భావితరాలకు ఆదర్శంగా నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ వైస్ ప్రిన్సిపాల్ వినోద్, పిసికె ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి: మరొకరికి గాయాలు

మిర్యాలగూడ క్రైం, జనవరి 29 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరు జిల్లాకు చెందిన నూర్‌భాషాకమలహాసన్ అతని భార్యతో అమెరికా నుండి స్వదేశానికి వస్తూ హైద్రాబాద్ నుండి గుంటూరుకు కారులో వెళ్తుండగా నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ శివారులో ట్రాఫిక్ పోల్‌ను ఢీకొని కారు బోల్తా పడడంతో కమలహాసన్(36) అక్కడికక్కడే మృతి చెందగా అతని భార్యకు గాయాలయ్యాయి. మృతుని తండ్రి నూర్‌పాషాజానిమియా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్

## కుక్కడంలో పిల్లి రామరాజుకు ఘన సన్మానం



మాడ్గులపల్లి, జనవరి 29 ప్రభాతవార్త: భారతీయ రాష్ట్ర సమితి నల్లగొండ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఆర్‌కెవిస్ ఫౌండేషన్ ఛైర్మన్, మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజుయాదవ్ తన దినచర్యలో భాగంగా శనివారం రాత్రి త్రిపురారం మండలం చౌళ్ళతండ గ్రామానికి వెళ్లి వస్తుండగా మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామంలో యువకులు పిల్లి రామరాజు యాదవ్ వాహనాన్ని నిలిపి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆర్‌కెవిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పేద మధ్యతరగతి ప్రజలకు గ్రామాల అభివృద్ధికి పిల్లి రామరాజుయాదవ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

## సీపీఎం పాదయాత్రను విజయవంతం చేయాలి



మాడ్గులపల్లి, జనవరి 29 ప్రభాతవార్త: మండలంలోని పాములపాడు గ్రామం నుండి మాడ్గులపల్లి మండల కేంద్రం వరకు ఉన్నటు వంటి బీటీ రోడ్డును డబుల్‌రోడ్డుగా విస్తరణ చేయాలని కోరుతూ మాడ్గులపల్లి మండల సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ 30వ తేదీ సోమవారం ఉదయం 10గంటలకు పాములపాడు గ్రామంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగన్న, నల్లగొండ జిల్లా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డిలు ముఖ్యఅతిథిగా పాల్గొని పాదయాత్రను ప్రారంభించి పాల్గొనడం జరుగుతుందన్నారు. మాడ్గులపల్లి మండల కేంద్రం వరకు బీటీ రోడ్డును డబుల్‌రోడ్డుగా విస్తరణ చేయాలని కోరుతూ నిర్వహించే పాదయాత్రతో ఈ ప్రాంత ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఇందుగుల గ్రామపంచాయతీ సర్పంచ్ ఎర్ర కన్నయ్య, సీపీఎం మండల సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సదరం శిబిరాల షెడ్యూల్ విడుదల

త్రిపురారం, జనవరి 29 ప్రభాతవార్త వికలాంగులు మీసేవా ద్వారా సదరం శిబిరాలకు హాజరయ్యే స్లాట్ బుకింగ్ షెడ్యూల్‌ను జిల్లా కలెక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ విడుదల చేసినట్లు ఎంపిడిఓ అలివేలుమంగమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్లగొండ జిల్లా ఆసుపత్రిలో సదరం కార్యాలయం వద్ద నిర్వహించే వైకల్య, వైద్య నిర్ధారణ పరీక్షలకు హాజరయ్యే వారు వచ్చే నెలలో ఈ క్రిందుమాబడిన తేదీల్లో వైద్య పరీక్షలకు హాజరుకావాలన్నారు. శారీరవైకల్యం ధృవపత్రం కొరకు ప్రతి మంగ, గురువారాలలో (ఫిబ్రవరి7, 9, 14, 16, 21, 23, 28) తేదీల్లో, బుద్ధిమాంద్యం, మానసిక రుగ్మత గల వారు మొదటి బుధవారం(1.2.2023), కంటి రుగ్మత 2వ బుధవారం(8.2.2023), వినికిడి లోపం గల వారు 3వ బుధవారం (15.02.2023) ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు మీసేవా స్లాట్‌బుకింగ్ రశీదులో

# దరిగాం గ్రామస్థులకు పోలీసుల చేయూత

### - కాగజ్‌నగర్ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణి





కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త : కాగజ్‌నగర్ మండలంలోని మారుమూల దరిగాం గ్రామస్థులకు కాగజ్‌నగర్ రూరల్ పోలీసులు చేయూతనందించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి సురేష్ కుమార్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పి అచ్చేశ్వర్(అడ్మిన్), కాగజ్‌నగర్ డీఎస్పి సార థ్యంలో కమ్యూనిటి పోలిసింగ్‌లో భాగంగా కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో మండలంలోని దరిగాం గ్రామానికి చెందిన 70 కుటుంబాలకు 7 క్వింటాళ్ల బియ్యం, నిత్యవసర సరుకులు, 26 బ్లాంకెట్లు, వృద్ధులకు చిన్నా రులకు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ మాట్లాడుతూ గ్రామాలలోని అటవీ ప్రాంతాల్లో విద్యుత్ తీగలను అమర్చి అటవీ జంతువులను హత మారుస్తు న్నారని, విద్యుత్ తీగలు అమర్చడం ద్వా రా జంతు వులతో పా టు మనుషుల ప్రాణాలు కూడా పోయే ప్రమాదం ఉందని అన్నారు. ఎవ్వరైనా ని బంధ నలు ఉల్లం ఘించి అటవీ జంతువుల ప్రాణాలకు హాని కల్గిస్తే అట్టి వారిపై చట్టర్యిత కేసులు నమోదు చేస్తామని హెచ్చ రించారు. అదే విధంగా ప్రజలు మూఢ నమ్మకాలను విడనాలని, బాల్య వివాహాలను అరి కట్టే విధంగా ప్రతీ ఒక్కరు ముందు రావాలని సూచి ంచారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్య మైన చదువుతో పాటు, మధ్యాహ్నం భోజనం అంది స్తున్నారని, విద్యా ర్థులు తెలుగుతో పాటు ఇంగ్లీష్ చదువును అంది స్తుందని తెలిపారు. యువకులు చదువుతో పాటు క్రీడపై శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలను అధి రోహించాలని సూచించారు. ఎవరైనా గ్రామం లోకి అపరిచిత వ్యక్తులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని గ్రామ స్థులకు, యువకులకు సూచి ంచారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ రూరల్ ఎస్ఐ సోనియా, కానిస్టేబుల్‌లు హరిలాల్, చారి, ప్రవీణ్, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజా ప్రతి నిధులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే రైతు రాజ్యం

### -ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



సిర్పూర్(టి),ప్రభాతవార్త : తెలంగాణలో ముఖ్యమంత్రి కేసిఆర్ అమలు చేస్తున్న రైతు సంక్షేమ, వ్యవసాయ ప్రగతి పథకాలను మన రాష్ట్రానికే ఆదర్శమని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలిపారు. ఆదివారం సిర్పూర్(టి) మండల కేంద్రంలోని బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళ సభను నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు బంధు, రైతుభీమా వంటి పథకాలతో అన్నదాతలకు సంపూ ర్ణ భరోసా కల్పించడం వల్ల సాగుకు సంపన్నంగా మారింది. అన్నారు. దేశంలో ఎక్కడ లేని విదంగా 24 గంటల పాటు ఉచిత విద్యుత్ అందించడం బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్య మవుతుందని అన్నారు. సీఎం కేసిఆర్ చేపడుతున్న పనులు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని, ఆయన పాలనలో తెలంగాణ రైతులు ఆనందంగా ఉన్నారని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం కృషిచేస్తున్న సీఎం కేసిఆర్ నాయకత్వంలో పనిచేయడానికి మనమందరం సిద్ధంగా ఉండాలని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా రైతురాజ్యం వస్తుందని, జై జవాన్, జైకిసాన్ నినాదం ఫలవం తమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, ఆసిఫాబాద్, జడ్పీటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, సిర్పూర్(టి) ఎంపిపి చునర్‌కర్ సువర్ణ ఉమాజి, జడ్పిటిసి నీరటి రేఖ సత్యనారాయణ, సర్పంచ్ తఫియా పర్వీన్, వైస్ ఎంపిపి, సత్యనారాయణ, కోఆప్షన్ సభ్యులు కిజర్ హుస్సేన్, ఉప సర్పంచ్ తోట మహే ష్,అబ్దుల్ కలాం, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాలొల్గొన్నారు.

### తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజర్ కార్యదర్శి అబ్దుల్ జమిల్‌కు సన్మానం

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా ఉపాధ్యాక్షుడు అబ్దుల్ జమిల్ తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజర్ కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా జమ్మీత్ ఉల్మా హింద్ జిల్లా అధ్యక్షుడు మౌలానా మోబిన్ ఖసిమి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. జమ్మీత్ ఉల్మా హింద్ జిల్లా అధ్యక్షుడు మౌలానా మోబిన్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరి అలీమ్ హుస్సేన్, అహ్మద్ అమిన్ అతి ఉర్ రహెమాన్, తౌసిఫ్, సీనియర్ జర్నలిస్టు షఫి ఉల్లా బేక్, ఎన్ఆర్ఐ తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

### పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త : సరైన పత్రాలు లేకుండా హెల్మెట్ ధరించకుండా రోడ్డుపై నడుపుతున్న వాహనదారులకు పోలీసులు ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఆదిలాబాద్ చౌరస్తాలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా అన్ని పత్రాలు దగ్గర ఉంచుకొని వాహనం నడపాలన్నారు. ప్రస్తుతం వాహనాలకు సంబంధించి అపరాధ రుసుములు అన్ని కూడా ఆన్‌లైన్ చేయడం జరిగిందన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వాహనదారులకు సంబంధించి సరైన నిబంధనలు పాటించని వారి వాహనాల ఫోటోలు మాత్రమే అప్‌లోడ్ చేస్తామని అపరాధ రుసుము నిర్ణయించిన మేరకు వస్తోందన్నారు. మొత్తం 15 వాహనాలకు అపరాద రుసుము 3300 వేసినట్లు వివరించారు. తనిఖీలలో సిబ్బంది పాల్గొన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



### ఉన్నత స్థాయి క్రీడా పోటీల్లో రాణించాలి

జైనూర్,ప్రభాతవార్త :



గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ఉన్నత స్థాయి పోటీల్లో రాణించాలని మార్లవాయి సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వర్‌రావు అన్నారు. సోమవారం జైనూర్ మండలంలోని మార్లవాయి గ్రామంలో ప్రొఫెసర్ హైమాన్ డార్ఫ్ దంపతుల స్మారక క్రీడా పోటీల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. క్రికెట్ పోటీల్లో అంత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచిన సాబీర్-2 జట్టుకు రూ. 20 వేల రూపాయలు, మెమొంటోను సర్పంచ్ చేతు మీదుగా అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన కెరమెరి జట్టుకు రూ. 10 వేల నగదు, మూడో స్థానంలో ఉన్న జట్టుకు రూ. 5 వేల బహుమతి అందించారు. దీంతో పాటు టోర్నమెంట్‌లో మంచి ప్రతిభక కబనర్చిన క్రీడాకారులకు హైమాన్ డార్ఫ్ జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఫెరోజ్‌ఖాన్, ఉప సర్పంచ్ జునాథ సావిత్రి, మాజీ ఎంపిపి ధర్మారావు, క్రీడాకారులు ఉన్నారు.

### సిర్పూర్(టి) నూతన ప్రెస్‌క్లబ్ కమిటి ఎన్నిక

సిర్పూర్(టి),ప్రభాతవార్త :



సిర్పూర్(టి) మండల నూతన ప్రెస్‌క్లబ్‌ను స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్‌లో ఆదివారం ఎన్నుకున్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శిగా ధనుంజయ్, ఉపాధ్యాక్షుడిగా బాస సంతోష్, సలహాదారుడిగా పైడి సంతోష్, కోశాధికార్శులుగా తులసిదాస్, కృష్ణ, ప్రచార కార్యదర్శులుగా ప్రసాద్‌గౌడ్, కబీర్, కార్యదర్శులుగా శ్రీకాంత్,నీరటి శ్రీధర్, కార్యవర్గ సభ్యులుగా సుమన్, రాజశేఖర్, రవీందర్,హరిలను ఎన్నుకున్నారు.

### జిల్లా సాహితీ సంరక్షణసమితి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం

మంచిర్యాల, ప్రభాతవార్త:



ఆదివారం రోజు శ్రీ సరస్వతి శిశు మందిర్ ఓవర్ బ్రిడ్జి పాఠశాల మంచిర్యాల నందు నిర్వహించబడింది. అలిశెట్టి ప్రభాకర్ రచనలపై ఉపాధ్యాయుని శ్రీమతి దరిపెల్లి స్వరూప మాట్లాడుతూ ఆయన కవిత్వం కడుపు నిండినది కాదు అంటు సమాజంలో తాను ఎదుర్కొన్న సామాన్య ప్రజలు ఎదుర్కొన్న ప్రజల సమస్యల్ని నిర్మగర్భితంగా ముక్కు సూటిగా చెప్పిన కవి అలిశెట్టి ప్రభాకర్ అని తనను ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తరువాత గణతంత్ర దినోత్సవం అనే అంశంపై కవి సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది. కవి సమ్మేళనం డా॥శ్రీనాథ్ గౌడ్, బెల్లా సుగుణాకర్, భూపతి సంతోష్, గొల్లపల్లి బ్రహ్మయ్యచారి, అడ్డగూరి క్ష లక్ష్మీ హాజరైయ్యారు. తమ కవితా గానం చేసారు. సంస్థ తరుపున ప్రసంగం కర్తను శాలువాతో సత్కరించడం జరిగింది.

## పద్మశాలి వధూవరుల వివాహ పరిచయ వేదికకు విశేష స్పందన

నస్పూర్, ప్రభాతవార్త:



సింగరేణి పద్మశాలి ఉద్యోగుల సంఘం, నస్పూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నస్పూర్ పట్టణంలోని సంగరేణి గార్డెన్‌లో నిర్వహించిన పద్మశాలి వధూవరుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఈ పరిచయ వేదిక సింగరేణి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నార్వహించడం సంతోషకరమని, వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న పద్మశాలి సోదరులు ఈ పరిచయ వేదిక ద్వారా ఒక్కటి అవుతారని, ఇలాంటి పరిచయ వేదికలు మళ్లీ మళ్లీ నిర్వహించాలని, తమ సహకారం ఉంటుందని తెలిపారు. మార్కండేయ ఆలయ నిర్మాణం కోసం సింగరేణి సంస్థ కేటాయించిన స్థలంలో ఎటువంటి సమస్యలు ఉన్నా పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ పరిచయ వేదికలో 85 మంది అబ్బాయిలు, 10 మంది అమ్మాయిలు రిజిస్టర్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చిలువేరు సదానందం, బండి పద్మ, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షులు సురేందర్ రెడ్డి, ఎఐటియుసి సెంట్రల్ సెక్రటరీ ముస్కే సమ్మయ్య, రాష్ట్ర నాయకులు బొద్దున బాపుజీ, జిల్లా గౌరవ అధ్యక్షులు గడ్డం సుధాకర్, టౌన్ అధ్యక్షుడు రాంసత్తయ్య, ప్రధాన కార్యదర్శి నీలి శ్రీనివాస్, సిరిపురం రవీందర్, మునుకుంట్ల రాజేశం, బొద్దున సత్యనారాయణ, ఆడెపు మల్లికార్జున్, కుందారపు రాములు, అన్నం వెంకటయ్య, దానం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి పట్టణంలో రాజ్యమేలుతున్న అక్రమ మద్యం వ్యాపారం

మందమర్రి, ప్రభాతవార్త:




మందమర్రి పట్టణం బెల్ట్ షాపులకు, గుడుంబా వ్యాపారాలకు అడ్డలుగా మారిందంటే నమ్మలేని నిజం. ఉదయం 5 గంటలకు మొదలుకొని రాత్రి రెండు మూడింటి వరకు మందమర్రి పట్టణంలో ఉన్న ఐదారు లైసెన్స్ షాపుల కంటే బెల్టు షాపులదే హవా. ముఖ్యంగా యువతను టార్గెట్ చేసుకొని వీరి దందా నిర్వహించడం జరుగుతుంది రాత్రి సమయంలో మద్యం సిగరెట్లు అమ్ముతూ మీరు యువతను టార్గెట్ చేసుకోని వీరి దందా నిర్వహించడం జరుగుతుంది మందమర్రి పట్టణంలో సుమారు 50 నుంచి 60 వరకు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారంటే వారి దందా ఏ విధంగా సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా ఇక్కడ సింగరేణి కార్మికులు ఉండటం వలన వారి యొక్క ఏటీఎంలు బ్యాంకు బుక్కులు కుదవ పెట్టుకుని వారికి మద్యం ఇస్తున్న దుకాణాలు చాలా ఉన్నాయి. చుటుట్టపక్కల ప్రాంతాల వారు కూడా రాత్రి సమయంలో మద్యం మందమర్రిలో లభిస్తుంది అనే నమ్మకం తోటి ఇక్కడికి రావడం చూస్తుంటే ఇక్కడ మద్యం ఏ విధంగా అమ్ముతున్నారో అర్థం చేసుకోవచ్చు అయినా గాని సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. దీనివలన ముఖ్యంగా యువత రాత్రి సమయంలో విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ అనేక ప్రమాదాలకు గురవుతూన్నా కానీ పట్టించుకునే వారే లేరే ఎంతోమంది యువకులు ఈ బెల్ట్ షాప్‌ల వలన మరణించిన సందర్భాలు కూడా మందమర్రిలో ఉఆన్నాయి. అయినా గాని అధికారులు వీటి పైన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అని ప్రజలు అంటున్నారు. పార్టీ తరుపున బెల్టు షాపుల ముందు ధర్నాలు నిర్వహిస్తామని బీఎస్పీ పార్టీ తెలియజేయడం జరిగింది.

## టగ్ ఆఫ్ వార్ జిల్లా అధ్యక్షులుగా కుంచాల

తుంగతుర్తి, జనవరి 29, ప్రభాతవార్త:

టగ్ ఆఫ్ వార్ సూర్యాపేట జిల్లా అద్యక్షుడిగా మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన కుంచాల శ్రీనివాస్‌రెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు నల్గొండ పట్టణంలోని ఎస్‌విఆర్ గార్డెన్స్‌లో సూర్యాపేట జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా కలంచర్ల లింగయ్య యాదవ్ ఉపాధ్యక్షులుగా సతీష్ సౌనయ్య కమిటీ మెంబర్స్‌గా నవీన్ సతీష్ లింగయ్యలు ఎన్నికయ్యారు.

## శత సంవత్సరాలు తెలంగాణా ఉద్యమకారురాలు హనువమ్మ మృతి

నస్పూర్, ప్రభాతవార్త:



తెలంగాణ తొలితరం ఉద్య మకారురాలు బేతి హనువమ్మ (108) నస్పూర్ కాలనీలో ఆదివారం ఆనారోగ్యంతో మృతి చెందారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ సంస్థానంగా ఉన్న సమయంలో రజాకారుల పోరా టంలో, తొలితరం తెలంగాణ ఉద్యమం 1969లో పోరాడిన బేతి హనువమ్మ 108 సంవ త్సరాల పాటు జీవించారు. ఆమెకు కుమారులు బేతి నర్సింగారావు, బేతి రాం చందర్ రావు, బేతి దేవేందర్ రావు, బేతి దామోదర్ రావు, బేతి జనార్ధన్ రావులతో పాటు ముగ్గురు కూతుళ్ళు ఉన్నారు. హనువమ్మ మృతితో న స్పూర్ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆమె అంత్యక్రియలు కుటుంబ సభ్యులు, కొడుకులు, మనవలు, వారి పిల్లలు 130 మందితో పాటు కాలనీ వాసులు హాజరయ్యారు. హనువమ్మ కుమారులు బేతి నర్సింగరావు, బేతి తిరుమల్ రావు మాట్లాడుతూ మా అమ్మ తొలితరం తెలంగాణా ఉద్యమంలో పాల్గొందని, 2వ దశ తెలంగాణ ఉద్యమ సమయంలో ఆమె చేసిన పోరాటలను తమకు వివరించేదని చెప్పారు. రాష్ట్రం సాధించుకున్నాక ఆమె సంతోషం వ్యక్తం చేసిందని, రాష్ట్రం సుభీక్షంగా ఉండాలని, స్వేఛ్చాయుత వాతావరణంలో ప్రజలు జీవిస్తారని తమతో ఆమె జ్ఞాపకాలను వివరించారు. ఆమె మృతి తమ కుటుంబానికి తీరని లోటని, ఆమె జీవితం తమకు ఆదర్శం అన్నారు. హనువమ్మ మృతి పట్ల టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు కే. సురేందర్ రెడ్డి, తెలంగాణ వాదులు విచారం వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు.

## కవులు సమాజానికి జవసత్వాలు

### -ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్

నర్సింహులపేట, జనవరి 29, ప్రభాతవార్త



కవులు సమాజానికి జవసత్వాలు అని ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దనాగారం గ్రామంలో ఎస్‌కెఎస్ వేడుకలు మందిరంలో వికాస వేదిక సాహిత్య సంస్థ మహబూబ్‌నగర్ జిల్లా అద్యక్షుని ఆధ్వర్యంలో శతాధిక కవి సమ్మెళనం 2023వ సంవత్సరాన్ని పురష్క రించుకుని నాలుగు పుస్తకాలను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...సాహిత్య రంగంలో ఎన్నో నూతన ఒరవుడలకు శ్రీకారం చేడుతూ నాటి కవులు రాసిన పుస్తకాలను, నేటి ముందు తరంవారు ఆదర్శంగా తీసుకో వాలన్నారు. నేడు కవితా మార్గాన్ని ఎన్నుకున్న కవులు తమ కవిత్వ సమాచారాన్ని సరళంగా, క్లుప్లంగా, సూటిగా, నిగూడంగా ఉన్న టువ ంటి పదాలను ఎన్నుకుని జివిత సత్యాలు, నీతి వాక్యాలు సామాన్య ప్రజ లకు అర్థమయ్యే విధంగా రచించాలన్నారు. మంచి పూల అనే పుస్తకానిన రచించిన రచయిత ఎండి జహీరుద్దీన్, సాధనాలు రచించిన సాధనాలు సాహితీ సౌరబాలు, గుండె చప్పుడు రచించిన కొంపె ల్లి రామయ్య, లెనిన్ శ్రీనివాస్ రచించిన కలలు చెదిరిన కళ్ళు అనే నాలుగు పుస్తకాలను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి టేకుల సుశీల యాదగిరిరెడ్డి, సర్పంచ్‌లు బొబ్బ సోమిరెడ్డి, పులిచింతల కళావతి, వికాస వేదిక అధ్యక్షుడు సాధనాల వెంకటస్వామి, ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొపేసర్ చలమల్ల వెంకటేశ్వర్లు, జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు శ్రీనివాస్‌రావు, ముక్క సత్య నారాయణ, కొంపెల్లి రామయ్య, ఎండి జహురుద్దీన్, పుల్లయ్య, అంగోతు జయవాసు, కొత్త శంకర్‌రెడ్డి, కాంతీశ్వర్‌రావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎచ్ వెంకటేశ్వర్లు,నాయకులు పెరుమాండ్ల గుట్టయ్య, రత్నపురం యాకయ్య, చట్ల యాకయ్య, మద్ది రాజేష్, కోల ఎల్లయ్య, ఆకుల కోంరెల్లీ, ఎచ్ మల్లేష్, వెంకన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్ధుల సమ్మేళనం

నర్సింహులపేట, జనవరి 29, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1990..91 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్ధుల పూర్వ విద్యార్ధుల సమ్మేళనంను ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సలుగు నాగన్న, యుగేందర్, జినుకల రమేష్,, మంగిలాల్‌చ శ్రీను పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## ఆటోని ఢీకొన్న కారు.. ఒకరు మృతి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :



నేరడిగొండ మండలంలోని బోరిగాం రోడ్డువద్ద గల జాతీయ రహదారిపై ఆటోను కారు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతిచెందారు. మరో ఇద్దరు ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరడిగొండ నుంచి వాంకిడి గ్రామానికి వెళ్తున్న ఆటోను వెనక నుంచి వచ్చిన కారు ఢీకొట్టింది. ఆటోలో ఉన్న షేక్ ఇర్ఫాన్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య ఒక కూతురు ఉన్నారు. ఆటోలో ఉన్న మరో ఇద్దరు ప్రయాణీకులు రాజ్‌కుమార్, ఈశ్వర్‌లకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానిక ఎస్సై సాయన్న సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాయపడ్డవారిని చికిత్సనిమిత్తం నిర్మల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న జడ్పిటిసి అనీల్ జాదవ్ అక్కడికి చేరుకుని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి భూమి పూజ

నస్పూర్, ప్రభాతవార్త:

మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డు పాత మంచిర్యాలలో సిడిపి స్కీం ద్వారా మంజూరైన 50 లక్షల రూపాయల



నిధులతో నిర్మించబోయే కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి ఆదివారం మంచిర్యాల శాసనసభ్యులు దివాకర్ రావు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, 9వ వార్డు కౌన్సిలర్ బొలిశెట్టి సునీత, డిసిసిబి డైరెక్టర్ ఎర్రం తిరుపతి, పట్టణ కౌన్సిలర్లు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజ్జన్న సమక్షంలో బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం మంచిర్యాల శాసన సభ్యులు నడినెల్లి దివాకర్ రావు నియోజకవర్గ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్శితులై వివిధ పార్టీల నుండి పలువురు నాయకులు ఆదివారం దండేపల్లి మండలంలోని గూడెం ంగ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముత్య నారాయణ ఆధ్వర్యంలో సుమారు 100 మంది బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ రావు (విజ్జన్న) సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి విజిత్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు బెదిదం సురేష్, వళ్లంబట్ల శ్రీనివాస్, కానగంటి మధు, శ్రీనివాస్, ధమ్మ సృజన, ధమ్మ సునీ, రాజశేఖర్, సురేందర్, గురువయ్య, సుంచు శ్రీనివాస్, మల్లేష్, అకంకల రవీందర్, గాండ్ల నరేష్, మద్దిడి శ్రీనివాస్, ఈశ్వర్, రవీందర్‌లతో పాటు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరారు.



# ఏసిడి ఛార్జీల పేరుతో పేద ప్రజల సొమ్ము దోచుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం

**-బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్**




**మంచిర్యాల, ప్రభాతవార్త:**
విద్యుత్ బిల్లులపై రాష్ట్ర ప్రభుత్వం ఏసిడి ఛార్జీలు వసూలు చేసి పేద ప్రజల సొమ్మును దోపిడి చేయడాన్ని నిరసిస్తూ ఏసిడి ఛార్జీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు బిజేపి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, నాయకులు, కార్యకర్తలు మంచిర్యాల పట్టణంలోని బెల్లంపల్లి చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరగింది. శాంతియుతంగా నిరసన చేస్తున్న రఘునాథ్‌ను, బిజేపి నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ ఏసిడి ఛార్జీల పేరుతో ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కష్టాన్ని దోచుకుంటుంది అని అన్నారు. పేద ప్రజలకు న్యాయం చేయాలని పోరాటం చేస్తున్న బిజేపి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ఈ రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శం అని అన్నారు. ఈ రాష్ట్రంలో నిరసన తెలిపే స్వేచ్ఛ కూడా లేకుండా పోయింది అని అన్నారు.గతంలో డెవలప్‌మెంట్ ఛార్జీల పేరుతో వేల రూపాయల బిల్లులు వసూలు చేసి ఇప్పుడు మళ్లీఏసిడి ఛార్జీల పేరుతో మరోకసారి ఈ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల రక్తాన్ని దోపిడి చేస్తుంది. అని అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ పంపిణీ సంస్థలకు బకాయిలు చెల్లించ ˊకపోవడంతో విద్యుత్ సంస్థలు పేద ప్రజల డబ్బును దొచుకుంటుంది అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏసిడి ఛార్జీలను రద్దు చేయాలని అదే విధంగా పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకొవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పేద ప్రజల పక్షాన ఛార్జీలు రద్దు చే వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ఈ కార్య క్రమంలో పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర్ రావు, పెద్దపల్లి పురుషోత్తం, రజినీష్‌జైన్, పట్టి వెంకట కృష్ణ, జోగుల శ్రీదేవి, ముదాము మల్లేష్, లక్ష్మీ నారాయణ, రాజబాబు, బల్ల రమేష్, పల్లి రాకేష్, రెడ్డిమల్ల అశోక్, రాకేష్ రేణ్వ, నాగుల రాజన్న, పచ్చ వెంకటేశ్వర్లు, హేమంత్ రెడ్డి, శరత్, వినోద్, చక్రి, లావణ్య, రయెల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన హాస్టల్ వర్కర్ల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్**

**- ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత**

**నస్పూర్, ప్రభాతవార్త:**



గిరిజన హాస్టల్ వర్కర్ల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు. తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాల, హాస్టల్స్ అవుట్ సోర్సింగ్, డైలీ వేజెస్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆదివారం మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో జిల్లాలోని గిరిజన హాస్టల్ వర్కర్స అవుట్ సోర్సింగ్, డైలీ వేజ్ వర్కర్ల సమస్యలపై ప్రభుత్వంతో మాట్లాడి, సమస్యలు పరిష్కారం చేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. గత 5నెలలుగా వేతనాలు ఏరియర్స్‌తో సహా చెల్లించాలని, తపాలా శాఖ ప్రవేశపెట్టిన 10లక్షల రూపాయల ఇన్సూరెన్స్ పాలసీని ఐటిడీఏ అధికారులు ప్రీమియం చేయించి కార్మికులకు అమలు చేయాలని, జజివో 60ప్రకారం వేతనాలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వర్కర్స యూనియన్ నాయకులు రాజన్న, అరుణ, వజ్రమ్మ, ప్రేమ్ కుమార్, మహేష్, రాజ్ కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు ఇచ్చి హామీలను నెరవేర్చాలి

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్**

**నస్పూర్, ప్రభాతవార్త:**
2018 ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలు ముఖ్యమంత్రి కేసిఆర్ తక్షణమే నెరవేర్చాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ అన్నారు. గడప గడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా ఆదివారం నస్పూర్ పట్టణంలోని శిర్కే కాలనీలో రఘునాథ్ పర్యటించారు. ఈ సందర్భంగా రఘునాథ్ సింగరేణి కార్మికుల కుటుంబాలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల కాలనీలో స్వచ్ఛమైన త్రాగునీటి సరఫరా, రహదారులు, డ్రైనేజీలు అభివృద్ధి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్రం రమేష్, ఈర్ల సదానందం, ఆనంద్ కృష్ణ, మహేష్, వెంకటేష్, బల్ల రమేష్, చక్రి, రమేష్, పాషా, మహేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్‌ను ఢీ కొట్టి ట్రాలీ బోల్తా

**-పలువురికి గాయాలు**

**లక్షెట్టిపేట, ప్రభాతవార్త:**



మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలో మిషన్ భగీరథ పనుల నిమిత్తం కూలీలతో వెలుతున్న టాటాఏస్ ట్రాలీ వాహనం అదుపు తప్పి డివైర్న్ ఢీ కొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అందులో ప్రయాణిస్తున్న ఇరవై మందిలో నలుగురికి తీవ్ర గాయాలు కాగా, పదహారు మంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి, ప్రమాదంకు గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

## లక్షెట్టిపేట నేతకాని కుల సంఘం మండల హడ్ కమిటీ ఎన్నిక

**లక్షెట్టిపేట, ప్రభాతవార్త:**



లక్షెట్టిపేట మండలంలోని ఉన్నటువంటి నేతకాని కుల సంఘం ఆధ్వర్యంలో మండల హడ్ కమిటీని ఎన్నుకున్నట్లు రాష్ట్ర నేతకాని సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన నేతకాని కులసంఘం సమావేశంలో హడ్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో సభ్యులుగా పురుగు అశోక్, జాడి సుధాకర్, జాడి రమేష్, కుమార్, రత్నం రాజలింగు, దుర్గం బానయ్యను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పొట్టాల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడిమడుగుల శ్రీనివాస్, మండల గౌరవ అధ్యక్షులు రామటెంకి రాజలింగు, రాష్ట్ర నాయకులు పెరుగు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.


# మంచిర్యాల వార్త



## నేటి నుంచి గూడెం సత్యనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**-ముఖ్య అతిథులుగా ఎంపీ వెంకటేష్ నేత, స్థానిక ఎమ్మెల్యే దివాకర్ రావు**

**దండేపల్లి రూరల్, ప్రభాతవార్త:**





దండేపల్లి మండలం గూడెం శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి దేవలయంలో ఈ నెల 30 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ నెల 30వ తేదీ నుంచి 1వ తేదీ వరకు దీక్ష కంకణ, విశ్వక్సేనారాధన తదితర కార్యక్రమాలు ఉంటాయి2వ తేదీ సాయంత్రం 5గం॥లకు స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు. 3వ తేదీ ఉదయం పూజా కార్యక్రమాల అనంతరం సాయంత్రం 6గం॥లకు హోమం 4న సాయంత్రం నిత్యహోమం, బలిహరణం కార్యక్రమాలుంటాయని పేర్కొన్నారు. 5న పౌర్ణమి సందర్భంగా మహా జాతర6వ తేదీ స్వామివారి రథోత్సవం, సప్తాహ భజన, ఏకాంత సేవతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశామన్నారు. ముఖ్య అతిథులుగా ఎంపీ వెంకటేష్ నేత, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావులు హాజరుకానున్నారు. భక్తులు కళ్యాణం వేడుకల్లో పాల్గొనే వారు రూ.500 చెల్లించాలన్నారు. కళ్యాణంలో పాల్గొనే దంపతులకు ఒక ఉత్తరీయం, 2 కనుములు లడ్డు ప్రసాదం అందజేయనున్నట్లు ఈవో, ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు గోవర్ధన రఘుస్వామి తెలిపారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

**-సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్**

**రామకృష్ణాపూర్, ప్రభాతవార్త:**



రామకృష్ణాపూర్ సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించాలని, ముఖ్యంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని, మందమర్రి రామకృష్ణాపూర్ మున్సిపాలిటీలో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పాకాయల లింగయ్య, సుదర్శన్, మిట్టపెల్లి శ్రీనివాస్, నియోజకవర్గ కార్యదర్శి మిట్టపెల్లి పౌల్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు పెర్క సంపత్, పెండ్యాల కమలమ్మ, నక్క వెంకటస్వామి, ఏఐటీయుసి జిల్లా అధ్యక్షుడు ఎండీ అక్బర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చివరి ఆయకట్టుకు సాగునీరందాలి

## - ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్‌కు వినతి

ఖానాపూర్, ప్రభాతవార్త :

ఖానాపూర్ నియోజకవర్గంలోని ప్రతీ చివరి ఆయకట్టు వరకు సాగునీరందించాలని జలసాధన కమిటి ఆధ్వర్యంలో ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్‌కి ఆదివారం రోజు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జలసాధన కమిటి సభ్యులు మాట్లాడుతూ సరస్వతి కెనాల్ డి27,28 లకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందడం లేదని, ఖానాపూర్,కడెం, పెంబి మండలాల్లో అనేక గ్రామాలు బీడు భూములుగా ఉన్నాయన్నారు. ఖానాపూర్ మండలం ఎక్బాల్‌పూర్ నుంచి కడెం మండలం పెద్దూర్ గ్రామం వరకు 13 వేల ఎకరాలు ఉందని, ఈ భూములకు సాగునీరు అందడం లేదన్నారు. దీనిని రీడిజైన్ చేయాలని, డి27,28 ల ద్వారా కొమ్ముతాండ, తుమ్మ గూడెం, నచ్చన్ ఎల్లాపూర్, కొత్తమద్దిపడగ, తది తర గ్రామాలకఉ నీరు అందడం లేదు. సదర్‌మాట్ బ్యారేజీ నుంచి ప్రస్తుతం సదర్మాట్ వరకు ప్రత్యేక క ఎనాల్ ఏర్పాటు చేయాలని ఎమ్మె ల్యేకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే స్పందించి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలని, అసెంబ్లీ సమావేశాలలో సిఎంను కలిసి దృష్టికి తీసుకువెళ్దామని మీ కమిటి రావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా నాయకులు సునారికారి రాజేష్, ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి అల్లెపు పీటర్, సహాయ కార్యదర్శి బుక్య సురేందర్, బిసిపి రాష్ట్ర నాయకులు పసుపుల వెంకన్న, ఏఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గోపి నర్సయ్య, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బుక్య రమేష్, అడ్వకేట్ పసుపుల రాజలింగం, ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు గోనె స్వామి, జి.ప్రసాద్, రేగుల గంగన్న, బోడకుంటి రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖాశ్యామ్‌నాయక్ తన నివాసంలో కడెం మండలానికి చెందిన మీసాల సత్తన్న, తన అనుచర వర్గం ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యామ్‌నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అధికార పార్టీ చేస్తున్న ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై నియోజకవర్గంలో ఎమ్మెల్యే రేఖాశ్యామ్‌నాయక్ చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కడెంకి చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ఏఆర్ఎస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

## - దీక్ష కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి

## - నిర్మల్‌లో దీక్ష గ్లోరియస్ ఫేస్ట్-2023 వేడుకలు

నిర్మల్, ప్రభాతవార్త :

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని నిర్మల్ పట్టణంలోని దీక్ష జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి అన్నారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఆదివారం హంగామా కార్యక్రమాన్ని నిర్వహించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సందర్భంగా దీక్ష జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో పట్టణంలోని మయూరి కన్వెన్షన్‌హాల్‌లో దీక్ష గ్లోరియస్ పెస్ట్-2023 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు దేశానికి సేవచేసిన మహనీయుల చరిత్రను చదవాలని తెలిపారు. జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిపై తపనపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జె.రవికిరణ్, దిలావర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకులు సత్యపాల్‌రెడ్డి, దీక్ష కళాశాల డైరెక్టర్లు ప్రమోద్‌రావు, శంకర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్, అధ్యాపకులు రాజేష్, రాఉ, ప్రవీణ్ పాటిల్, రాజేశ్వర్‌రావు, భరత్, నర్సయ్య, మహేష్,రత్నమాల, శిరీష, నవీన్, వందన, విద్యార్థులు పాల్గొన్నారు.





# బుద్ద పౌర్ణమిని సెలవుదినంగా ప్రకటించాలి

ముధోల్, ప్రభాతవార్త :




బుద్ద పౌర్ణమిని పురస్కరించుకుని యావత్ ప్రపంచం సెలవుగా ప్రకటించి ఘనంగా నిర్వహిస్తారని, అలాంటిది తెలంగాణ ప్రభుత్వం బుద్ద పౌర్ణిమ రోజున సెలవు ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందని, భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ మనుమడు భీంరావు యశ్వంత్ రావు అంబేద్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. ముధోల్ మండలంలోని కనకాపూర్‌లో గౌతమబుద్దుని విగ్రహం ఆవిష్కరణలో భాగంగా ఆదివారం భైంసా పట్టణానికి చేరుకుని బస్టాండ్ ముందర గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాలులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణలో బౌద్దులకు సరైన గౌరవం దక్కడం లేదని, బౌద్ద పౌర్ణిమను సెలవుగా ప్రకటిస్తేనే ఆ గౌరవం దక్కుతుందన్నారు. అనంతరం కనకాపూర్ గ్రామంలో భగవాన్ బుద్ద విగ్రహ ప్రతిష్టాపణకై బయలుదేరి వెళ్లారు. ఈయనవెంట బిఎస్పీ నాయకులు ఉన్నారు.

# పోచమ్మతల్లికి చలిబోనాలు

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలో మహిళలు అత్యంత భక్తిశ్రద్దలతో పోచమ్మ దేవతకు ఆదివారం చలిబోనాలను ఘనంగా సమర్పించారు. ముందు రోజు రాత్రి మహిళలు స్నానమాచరించి కొత్త కుండలో బోనం వండి తెల్లవారుజామున ఉదయం అత్యంత భక్తిశ్రద్దలతో అమ్మవారికి చలిబోనం నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తోంది. కుటుంబ సమేతంగా పోచమ్మతల్లికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇంటిల్లిపాది ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈద్‌గాం, శివాజీనగర్‌లో పురాతన ప్రసిద్దిగాంచిన శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మతల్లి ఆలయంలో బోనాలు సమర్పించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

నిర్మల్ వార్త

# గౌతమబుద్దుని విగ్రహావిష్కరణ

ముధోల్, ప్రభాతవార్త :



లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన 25 అడుగుల గౌతమ బుద్దుని విగ్రహాన్ని ఆదివారం రోజు రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ మనుమడు, భారతీయ బౌద్ద మహాసభ జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు భీంరావు యశ్వంత్‌రావు అంబేద్కర్, బౌద్ద బిక్షువులు, ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజహితం కోసం సర్వ సుఖాలను త్యాగం చేసిన మహోన్నతుడు గౌతమబుద్దుడని కొనియాడారు. మానవ వికాసానికి హేతుబద్దమైన గొప్ప జీవన మార్గాన్ని ఆయన ప్రపంచానికి అందించారని కీర్తించారు.

# వార్త క్యాలెండర్ ఆవిష్కరణ

పెంబి, ప్రభాతవార్త :



తెలుగు ప్రముఖ జాతీయ దినపత్రిక వార్త 2023 క్యాలెండర్‌ను ఆదివారం రోజు మండల కేంద్రంలో ఎస్సై రజినీకాంత్, మండల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయుడు నారపాక రాజేంధర్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు గోదూరి బద్దయ్య, సొన్న రాజేంధర్, బిజెపి జిల్లా నాయకులు చైతన్య, గ్రామస్థులు అబ్దుల్ ఖాసిం, సాయికిరణ్, శేఖర్, టీకాజీ తదితరులు పాల్గొన్నారు.

# సమత సుదర్శన్‌కు సన్మానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



మండలంలోని పంచగుడి గ్రామంలో దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ సమత సుదర్శన్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు సేవ చేయడానికి ముందు ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక సంఘం కోకన్వీనర్ సుంకెట పోశెట్టి, గంగపుత్ర సంఘం నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు మేకల సాయెంధర్, ముదోల్ నియోజకవర్గం బిఎస్పీ మాజీ అధ్యక్షులు నల్ల రవి, బాతూరి భూమన్న, దేవదాస్, జంగ్మె అజయ్‌లు పాల్గొని సన్మానించారు.

# ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి ఆహ్వానం

ముధోల్, ప్రభాతవార్త :

నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం యంచ గ్రామంలోని శ్రీఓం జగదాద్రి దేవాలయ బ్రహ్మోత్సవాలు ఈనెల 30 ఫిబ్రవరి 5 వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆహ్వానపత్రికను శ్రీఓం పంచశక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి, జడ్పి వైస్ చైర్మెన్ సాగరబాయి రాజన్నకు అందజేశారు.

# కుల సంఘ భవనాలకు రూ.10 లక్షలు

**- ప్రొసిడింగ్స్ అందించిన మంత్రి కొప్పుల ఈశ్వర్**




**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘువపట్నం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న మున్నూరుకాపు సంఘ భవనానికి రూ.5 లక్షలు,రెడ్డి సంక్షేమ సంఘ భవన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.5 లక్షల విలువగల ప్రొసిడింగ్ కాపీలను ఆ సంఘ సభ్యులకు ఆదివారం కరీంనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అందించారు.భవన నిర్మాణానికి నిధుల ప్రొసిడింగ్స్ అందించిన మంత్రికి ఆ సంఘ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సింగిరెడ్డి మధూకర్‌రెడ్డి,జిల్లా రైతుబంధు సమన్వయ సమితి సభ్యులు ఒరుగంటి అశోక్‌రావు, వెంగళాపూర్ మాజీ సర్పంచ్ కిషన్, వెలుమల సంజీవ్‌రెడ్డి, సింగిరెడ్డి జలేంధర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, లచ్చిరెడ్డి, జీవన్‌రెడ్డి, ఏలేటి ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**- జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు వివరిస్తా**
**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**
**- తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి**




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** దళిత జర్నలిస్టులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అందుకు ప్రభుత్వం తరుపున అన్ని రకాలుగా సహాయం అందే విధంగా తనవంతుగా కృషి చేస్తానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ హామీ ఇచ్చారు. ఆదివారం కరీంనగర్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఒక్కొ నియోజక వర్గంలో సుమారు 20 నుంచి 30 వరకు దళిత జర్నలిస్టులు వివిధ పత్రికల్లో పని చేస్తున్నారని, వారంతా అనేక సంవత్సరాలుగా పని చేస్తూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, వారికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకం వర్తింపజేసి ఆర్థికంగా ఆదుకోవాలని మంత్రిని కోరారు. అదేవిధంగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, లేదా ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ నిర్మాణ భవనాల్లో ఇండ్లు కేటాయించాలని, దళిత జర్నలిస్టుల పిల్లలకు విద్యా సంస్థలో వంద శాతం రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, దళిత జర్నలిస్టుల కుటుంబాలకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో 50శాతం ఫీజుల్లో రాయితీ కల్పించాలని, అందుకు ప్రభుత్వం తరుపున చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులు, గిరిజనులకు అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు, పథకాలను అమలు చేస్తుందని, అందులో భాగంగా దిత జర్నలిస్టులకు కూడా వర్తించే విధంగా కృషి చేస్తానని, ప్రభుత్వం అమలు చేసే పథకాలను సద్వినియోగం చేసుకొని దళిత జర్నలిస్టులు ఆర్థికంగా ఎదగాలని, అందుకు తనవంతుగా సహాయం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కటుకూరి మల్లేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం నగేష్ తదితరులున్నారు.

# మహిళలపై గౌరవం లేని పార్టీ బిఆర్ఎస్ పార్టీ

**- ఇచ్చిన ఆ హామీలను నెరవేర్చకుంటే కేటిఆర్ సభను అడుగడుగునా అడ్డుకుంటాం**
**- ప్రజా సమస్యలపై బహిరంగ చర్చకు నేను రెడీ.... మీరు సిద్ధమా...!**
**- కేటిఆర్ సభకు ముందే కౌశిక్ రెడ్డి గవర్నర్ మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి**
**- ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ సకల దేవతలు కొలువై ఉంటారని అలాంటి దేవతా స్వరూపమైన స్త్రీ మూర్తి రాష్ట్ర ప్రథమ పౌరురాలు అయిన గవర్నర్ ను టిఆర్ఎస్ పార్టీ శాసన మండలి సభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి పాత్రికేయుల సమావేశంలో సభ్య సమాజం తలదించుకునే విధంగా బూతులు మాట్లాడడం సిగ్గుచేటని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ బల్మూరి వెంకట్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా గత ఉప ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చి జమ్మికుంట పట్టణంలో కేటిఆర్ సభ నిర్వహించుకోవాలని లేని యెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటిఆర్ సభను అడ్డుకుంటామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలోని ఇందు గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బల్మూరి వెంకట్ మాట్లాడుతూ.... హుజురాబాద్ నియోజకవర్గంలో తీవ్రమైన సమస్యలు పేరుకు పోయాయని, నిరుపేదలకు, పాత్రికేయ మిత్రులకు నివేశన స్థలాలు కేటాయించడానికా...? లేక రెండు పడక గదుల ఇళ్ళ పట్టాల పంపిణీ చేయడానికా...? కేటిఆర్ నియోజకవర్గంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారని ప్రశ్నించారు. హామీలను నెరవేర్చకుంటే కేటిఆర్ సభను అడ్డుకుంటామని సభలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లేకార్డులు ప్రదర్శిస్తామని తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అడ్డగోలు ఇసుక దందా నడుస్తూ రోడ్లు ఎక్కడికి అక్కడ నాశనం అవుతున్న స్థానిక ప్రజా ప్రతినిధులు వాటిపై పల్లెత్తి మాట కూడా అనకపోవడం హాస్యాస్పందంగా ఉందని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు ఏ మాత్రం ముడుపులు ముట్టాయోనని ఇట్టే అర్థమవుతుందన్నారు. మహిళా గవర్నర్ అని చూడకుండా ఎమ్మెల్సీ బూతులు మాట్లాడడం సిగ్గు చేటని అన్నారు. ఎమ్మెల్సీ వాహనానికి ముందు, వెనుక రెండు పోలీస్ వాహనాలు అవసరమా అని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి స్థానిక యువత వద్ద ఉద్యోగాలు పెట్టిస్తా అని డబ్బులు దండుకున్నందుకా...? వెనకా ముందు పోలీస్ వాహనాలు ఏర్పాటు చేసిందని పోలీస్ శాఖపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 9 ఏళ్ళ టిఆర్ఎస్ ప్రభుత్వంలో మొదటిసారి ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఒక్క మహిళా కూడా మంత్రి పదవి ఇవ్వకుండా మహిళలకు కేసీఆర్ మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పించలేదని వెంకట్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కేటిఆర్ సభ ముందే ఎమ్మెల్సీ కౌశిక్ గవర్నర్ కు, తెలంగాణ మహిళలకు బేషరత్‌గా బహిరంగ క్షమాపణ చెప్పి సభ పెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల తీవ్ర పరిణామాలు ఎదుర్కొవల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ప్రజా సమస్యలపై నియోజకవర్గంలో బహిరంగ సభకు చర్చకు సిద్ధమా... అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇంగిలే రామారావు, కసుబోజుల వెంకన్న, ఎండి సలీం, కర్ర భగవాన్ రెడ్డి, సొల్లు బాబు, పూదరి రేణుక, శివ కుమార్ గౌడ్, ఎండి. సజ్జత్, మొలుగూరి సదయ్య, ముద్దమల్ల రవి, హుజురాబాద్, కమలాపూర్, వీణవంక, జమ్మికుంట మండలాల కాంగ్రెస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమగ్రాభివృద్ధియే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**- వికలాంగులు, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దివ్యాంగుల సమగ్రాభివృద్ధియే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వికలాంగుల,సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.ఆదివారం రోజున కరీంనగర్ రేకుర్తిలోని ప్రభుత్వ బధిర పాఠశాలలో 1981 నుండి 2021 వరకు చదివిన అపూర్వ బధిర విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వికలాంగుల,సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,జిల్లా సంక్షేమ అధికారి బి.సబిత హాజరైయ్యారు.ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ దివ్యాంగుల సమగ్రాభివృద్ధియే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని,దివ్యాంగుల ప్రతిభ అనూహ్యమైనది,వికలాంగులు మానసికంగా ఆధైర్య పడకుండా ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళుతున్నారని అన్నారు.అనంతరం పూర్వ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులను శాలువ,మెమోంటోతో ఘనంగా సత్కరించారు. బధిర పాఠశాల ప్రిన్సిపల్ నాగలక్ష్మి,ఉపాధ్యాయులు ప్రమీల,అట్ల స్వప్న, కృష్ణవేణి, సుజాత,ప్రశాంత్,అఖిల,రాజశేఖర్,గోపాల్,లచ్చునాయక్,తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు దేశానికే ఆదర్శం



మొదటి పేజీ తరువాయి...

ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితుల జీవితాల్లో వెలుగులు నింపి భావితరాలకు బంగారు బాట వేయాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ దళితబంధు పథకం అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు.దళితులు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు దళితబంధు పథకం ప్రవేశపెట్టారన్నారు.బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికీ కృషి చేసున్నారన్నారు.పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలుచేస్తూ ముఖ్యమంత్రి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు.దళితబంధు పథకం ద్వారా ఒక్క రూపాయి కూడా బ్యాంకు లోన్ లింకేజి లేకుండా,మధ్యవర్తుల ప్రమేయం లేకుండానే రూ.10 లక్షల రూపాయలను నేరుగా దళితుల అకౌంట్లో జమచేయడం జరుగుతుందన్నారు.దళితులు వారు కోరుకున్న రంగాల్లో ఎదిగేందుకు మంచి యూనిట్లను ఎంచుకొని ఆర్థిక సాధికారత సాధించాలన్నారు.దళితులు దళితబంధును సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు.కళ్యాణలక్ష్మి పథకం మొదట్లో దళితులకు కేటాయించగా నేడు అన్ని వర్గాలకు అమలు చేస్తున్నారని,రాబోయే రోజుల్లో అన్ని వర్గాల సంక్షేమానికి దళితబంధు లాంటి కార్యక్రమం అమలుకు ముఖ్యమంత్రి ప్రణాళికలు సిద్ధం చేశారని అన్నారు.ప్రతిపక్ష నాయకుల అసత్య ప్రచారాలు నమ్మి మోసపోవద్దని అభివృద్ధి సంక్షేమం కళ్ల ముందే ఉన్నాయని అన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,చైర్మన్ గోలి శ్రీనివాస్,సర్పంచ్ ముత్తన్న,ఉప సర్పంచ్ తిరుపతిరావు,కౌన్సిలర్‌లు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక కంటి వెలుగు క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులతో కలిసి జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజక వర్గ జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యుల కోసం జనవరి 30, 31 వరకు రెండు రోజుల పాటు ప్రత్యేకంగా కంటి వెలుగు క్యాంప్‌ను స్థానిక ఎంపిడిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంటి వెలుగు క్యాంప్‌లో జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులందరికీ కంటి పరీక్షలతోపాటు, బిపి, షుగర్ టెస్ట్‌లు చేయనున్నట్లు, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.